నల్లగొండ ప్రభాత వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 26, మార్చి 2025 16 పేజీలు



2వ పేజీలో..

# రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకారం అందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 25**

రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపు, పాత గన్ని బ్యాగుల సమస్య ,ఎఫ్ సి ఐ , 67!! ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు

# 30న సన్నబియ్యం పంపిణీకి హుజూర్‌నగర్‌కు సీఎం రాక



## భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

- సన్న బియ్యం పంపిణీ ప్రారంభానికి రంగం సిద్ధం
- సభకు ముమ్మర ఏర్పాట్లపై అధికారుల కసరత్తు
- సభా స్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**హుజూర్‌నగర్ (గరిడేపల్లి)/హుజూర్‌నగర్ టౌన్, మార్చి 25, ప్రభాతవార్త :**



9వ పేజీలో..



9వ పేజీలో..

# హైవే ట్యాంకర్‌ను ఢీకొన్న ఇన్నోవా

## ఇద్దరు మృతి

**అనంతగిరి మార్చి 25 ప్రభాతవార్త:**

ఖమ్మం, కోదాడ జాతీయ రహదారిపై ఇనోవా కారు హైవే ట్యాంకర్ లారీనీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటన మండలం శాంతినగర్,బొజ్జ గూడ తండా గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది.

# రుణం తీరేదెలా?

- -సాంకేతిక తప్పిదాలతో తీరని మాఫీ
- -దాటవేసే ధోరణిలో అధికారులు
- -గందరగోళంలో అన్నదాతలు

**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రుణమాఫీ పథకంలో స్పష్టత లోపించడంతో క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంటుంది. మంత్రులు చేసు ప్రకటనలకు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన లెక్కలే తేలుతున్నాయి. రూ.2లక్షల వరకు ఉన్న రుణాలన్నింటిని రుణమాఫీ పథకంలో మాఫీ చేశామని వివిధ వేదికల్లో సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించినప్పటికి 40 శాతానికి పైగా రుణమాఫీ నిధులు పొందని రైతులు ఉన్నారు. వాస్తవంగా అర్హత ఉన్న రైతుల దరికి రుణమాఫీ నిధులు చేరకపోవడానికి క్షేత్రస్థాయిలోని అధికారులు చేసిన తప్పిదాల ఫలితంగా రుణమాఫీ నిధులకు అనేకమంది దూరం




2లో..



# ఎండుతున్న వరి పైరు

## ఎస్సారెస్పీ నీరు విడుదలకు డిమాండ్



2లో..

- మరో పక్షం రోజులు నీరు విడుదలకు వినతి
- ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**

యాసంగి వరి పైర్లు ఎండిపోతున్నా యి. ఎండుతున్న వారిపైర్లను పశువుల మేతకు ఉపయోగిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, ఆత్మకూర్ ఎస్, సూర్యాపేట మండలాల పరిధిలోని ఎస్సారెస్పీ నీటిని ఈనెల 24న నిలుపుదల చేశారు. అంతకు ముందు నుంచే వారబంది పద్ధతితో నీటిని విడుదల చేయడంతో

# హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

## తీర్పు వెల్లడించిన స్పెషల్ సెషన్స్ ఎస్సీ ఎస్టీ నల్లగొండ జిల్లా కోర్టు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ స్పెషల్ సేషన్స్ ఎస్సీ ఎస్టీ నల్లగొండ కోర్ట్ మంగళవారము తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.సూర్యాపేట జిల్లాచిలుకూరు మండలం కట్టకొమ్ముగుడెం (రామాపురం) గ్రామం లో 15 మార్చి 2019 న ఎస్సీ కులానికి చెందిన కుక్కల గోపి అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి అనే వ్యక్తి కస్తాల వెంకటరత్నం, కుక్కల రేణుక సహకారంతో ట్రాక్టర్ తో గుద్ది హత్య చేశాడని మృతుని తల్లి కుక్కల పుస్పమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై చిలుకూరు పోలీసు స్టేషన్ లో హత్య , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు చేసినారు. మృతుని భార్యతో నేరస్తుడైన దస్తగిరి కి పరిచయం కలిగి ఉండి ఒక పథకం ప్రకారం ట్రాక్టర్ తో తొక్కించి చంపారు అని నలుగురిపై కేసు నమోదు చేసి అప్పటి దర్యాప్తు అధికారి డీఎస్పీ సుదర్శన్ రెడ్డి విచారణ జరిపి నేర అభియోగ పత్రాలు దాఖలు చేయడం జరిగినది. 15 మంది సాక్షులను, బాధితులను విచారించిన స్పెషల్ సెషన్స్ ఎస్సీ, ఎస్టి నల్గొండ జిల్లా కోర్టు జడ్జి రోజా రమణి నిందుతులు దస్తగిరి, వెంకటరత్నం, రేణుక నేరానికి పాల్పడినారు అని నిర్ధారించి నేరస్థులు షేక్ దస్తగిరి, వెంకటరత్నం, కుక్కల రేణుక ముగ్గురికి హత్య కేసులో జీవితఖైదు, జరిమానా విధించారు.నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు హత్యలకు పాల్పడితే జీవితం జైలులో గడపాల్సిందే. నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.అఖిల లైజన్ ఆఫీసర్ కానిస్టేబుల్ సైదులు, కోర్టు డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ లను పర్యవేక్షణ చేసిన కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సర్కిల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై రాంబాబు న ఎస్పీ నరసింహ అభినందించారు.

# ఎండుతున్న వరి పైరు

## (మొదటి పేజీ తరువాయి..)

పూర్తిస్థాయిలో అందక వరి పైర్లు ఎండిపోయాయి. ప్రస్తుతము నీటి విడుదల నిలిపివేయడంతో మరింత ఎండుతున్నాయి. రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. మరో పక్షం రోజులపాటు నీరు విడుదల చేస్తే తప్ప పంట చేతికొచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు మండలం కోటి నాయక తండా వద్ద రైతులు ఎస్సారెస్పీ కాలువపై రాస్తారోకో చేశారు. నీరందక వరి పైర్లు ఎండిపోతున్నాయని ఆందోళన చెందారు. తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నూతనకల్, చివేముల, సూర్యాపేట, ఆత్మకూర్ ఎస్ తదితర మండలాల్లో సుమారు లక్ష ఎకరాల్లో ఎస్సారెస్పీ కింద యాసంగి వరిసాగు చేశారు. ఇప్పటికే సుమారు పదివేల ఎకరాల వరకు వరి పైర్లు ఎండిపోయాయని రైతులు వాపోతున్నారు. జనవరి ఒకటి నుంచి వారబంది పద్ధతిలో ఎస్సారెస్పీ నీటిని విడుదల చేస్తున్నారు. ఈనెల 24న నీరు విడుదల నిలుపుదల చేయడంతో మరింత అధ్వానంగా పరిస్థితి తయారయింది. పంట దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలు అవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద సాగుచేసిన వారిపైర్లుకూడా ఎండిపోయాయి. రైతులు పాలు పోనీ స్థితిలో ఉండిపోయారు. ఎస్సారెస్పీ రెండవ దశ కింద నీరు విడుదల తిరిగి చేయడము సాధ్యపడదని అధికారులు అంటున్నారు. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో ఎస్సారెస్పీ కాలువలో కూడా నీటి సామర్థం తగ్గింది. దీంతో రైతులు సాగునీటిపై ఆశ వదులుకున్నారు. ఎస్సారెస్పీ నీరు మరో 15 రోజుల పాటు విడుదల చేయకపోతే పూర్తిగా ఎండిపోయి పశువుల మేతకు ఉపయోగించక తప్పదు అంటున్నారు. రైతుల పరిస్థితి అధ్వానంగా తయారయింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుండే ఎండలు పెరిగాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. దీంతో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని పెట్టుకున్న ఆశలు నీరుగారాయి. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పుల కారణంగా పరిస్థితులు రైతుల చేతుల్లో లేకుండా పోయాయి. వరి పైరులకు అగ్గి తెగులు, దోమకాటు, పాము పొడ తెగుళ్లు సోకడంతో నివారణ చర్యలు చేపట్టారు. దీంతో పెట్టుబడి పెరిగింది. వివిధ రకాల మందులను పిచికారి చేసినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రావడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. సూర్యాపేట జిల్లాలో మాత్రం ఎస్సారెస్పీ కింద రైతుల పరిస్థితి అయోమయంగా తయారయింది. టిఆర్ఎస్ నాయకులు కూడా ఎండిపోయిన పైర్లను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి సమితి నాయకులు మాజీ మంత్రులు, ప్రస్తుత శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్వర్ రెడ్డిలు సూర్యాపేటలో ఎండిపోయిన పైర్లను పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు ఎండుతుంటే ప్రభుత్వం తమ బాధ్యత కాదంటూ మాట్లాడటం సరైనది కాదన్నారు. రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని భారత రాష్ట్ర సమితి నాయకులు అన్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించి మరో 15 రోజులపాటు ఎస్సారెస్పీ కింద నీరు విడుదల చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# రుణం తీరేదెలా ..?

## (మొదటి పేజీ తరువాయి..)

అయ్యారు. ఈకేవైసీ వివరాలను నమోదు చేయడంలో బ్యాంకుల్లో ఆపరేటర్‌లు చేసిన తప్పిదాల ఫలితంగా కుటుంబాలకు సంబంధం లేని ఇతర రైతు కుటుంబాల వివరాలు నమోదు కావడంతో రుణామాఫీ పొందడానికి అనేక కుటుంబాలు దూరం కావడంతో గ్రామాల్లో కొంత వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సాంకేతిక తప్పిదాల మూలంగా వేలాది మంది రైతులకు అన్యాయం జరుగుతున్నా .. పెడచెవిన పెడుతున్న దోరణిలో పాలకులు ఉండడం శోచనీయం. తీరని రుణంతో ఇటు ప్రభుత్వం, అటు రైతాంగం సందిగ్ధంలో పడ్డ పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. ఇదిలా ఉండగా ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షల లోపు రుణాలు కలిగిన వారందరికి రుణమాఫీ నిధులను మాఫీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం చేసిన ప్రకటనతో రుణమాఫీ ప్రక్రియకు జూలై 18న శ్రీకారం చుట్టింది. ఇప్పటికి నాలుగు విడతల రుణమాఫీ ప్రక్రియకు అడుగులు వేసి రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు కసరత్తు పూర్తి చేసింది. కాగా వాస్తవంగా క్షేత్రస్థాయిలో నేటికి అనేక మంది రైతులు రూ.50వేల లోపు పంట రుణాలు పొంది రుణమాఫీ పథకానికి అర్హులై ఉన్నప్పటికి బ్యాంకర్లు చేసిన తప్పిదాలు, సాంకేతిక సమస్యలు తోడు అవ్వ దంతో నాలుగు విడతలుగా ప్రభుత్వం నిధులను జమ చేసిన రుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందలేని సంఘటనలు కోకొళ్ళలుగా ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 21న భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సాక్షాత్తు శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి సాక్షిగా ఆగష్టు 15లోపు రుణమాఫీ పథకాన్ని పూర్తి చేస్తామని స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికి ఏడు నెలలు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకమంది రైతులకు రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండా పోయింది. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నాలుగు విడతల్లో 48,196మంది రైతులకు రూ.508.47కోట్లు మాఫీ జరగాల్సి ఉంది. మూడు విడతలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 68,584 మంది రైతులకు గాను 553.82కోట్లు, సూర్యాపేట జిల్లాలో 1,12,259 మంది రైతులకు గాను 845.5కోట్లు, నల్గొండ జిల్లాలో 2,12,486 మంది రైతులకు గాను 17,67,098కోట్ల నిధులు రుణమాఫీ కింద రైతుల ఖాతాలో జమ అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లాలో 5.50లక్షల మంది రైతులకు రుణమాఫీ నిధులు అందాల్సి ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఇప్పటి వరకు సుమారుగా 3.85లక్షల మందికి మాత్రమే రుణమాఫీ నిధులు జమ అయినట్లు తెలస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్యాంకుల వారీగా మొదటి విడత 23,770 మంది రైతులకు 128.40కోట్లు రెండవ విడత 19,580 మంది రైతులకు గాను 190.06కోట్లు, మూడవ విడత 12,855 మంది రైతులకు గాను 160.50కోట్లు, నాలుగవ విడత 7598 మంది రైతులకు గాను 108.30 కోట్లు నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. వాస్తవంగా 882 మంది రైతులకు సాంకేతిక కారణాల తప్పిదాలతో 57.94కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమకు నోచుకోకుండా తిరిగి ప్రభుత్వ ఖజానాలకు చేరా యి. 4వ విడత కేవలం 642 మంది రైతులకు మాత్రమే 37.21కోట్లు జమ అ య్యాయి. 2లక్షలకు పైగా ఉన్న రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లిస్తే ప్రభుత్వం నుంచి రూ.2లక్షల నిధులు రుణమాఫీ కింద జమ చేయడం జరుగుతుందని ప్రభుత్వం చేసిన ప్రకటనతో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి బ్యాంకులకు అప్పులు చెల్లించారు. బుధవారం జరిగిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశం సందర్భంగా సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి రూ.2లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతుల కుటుంబాలకు రుణమాఫీ చేస్తున్నట్లు ఎక్కడ తాము ప్రకటించలేదని, కుండ బద్దలు కొట్టి చెప్పడంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్ల తప్పిదాలతో పాటు సాంకేతిక సమస్యలతో రుణమాఫీ పథకానికి దూరం అయిన రైతు కుటుంబాలకు రుణమాఫీ పథకంలో ప్రయోజనం కల్పించేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు రూ.2లక్షలకు పైగా రుణాలు పొందిన రైతులందరూ తిరిగి బ్యాంకుకు చెల్లించిన బాధిత రైతు కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలి

## (మొదటి పేజీ తరువాయి..)

హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం తరఫున రైస్ మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తామని, అదేవిధంగా మిల్లర్లు సైతం సహకరించాలి, ఎఫ్ సి ఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరిని ఉపేక్షి ంచమని చెప్పారు. ధాన్యం కొను గోలులో గత ఖరీఫ్ సీజన్లో జరిగిన చిన్న చిన్న లోపాలన్నింటిని అధిగమించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఖరీఫ్ లో లాగే రబీలో సైతం సహకారం అందించాలని, ఏలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ,2022 23 ఆక్షన్ ధాన్యం, ఫిలిప్పీన్స్ కు చెల్లించాల్సి న ధాన్యం డెలివరీ కచ్చితంగా ఇవ్వడం ,ధాన్యం వాహనాలను తక్షణమే ఆన్ లోడ్ చేసుకుని వెంటనే పంపడం వంటివి చెయ్యాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ గత సీజన్లో ధాన్యం కొనుగోలు జిల్లాలో బాగా జరిగాయని, ఈసారి అదేవిధంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని దించుకోవాలని కోరారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మరియు ఇన్చార్జి డిఎస్ఓ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. అంతకు



ముందు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, భద్రాద్రి, మిర్యాలగూడ, చిట్యాల, హాలియా, నల్గొండ, దేవరకొండ, తదితర ప్రాంతాల రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం కోరినట్లుగా అన్ని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీని దాదాపు ఇచ్చాయని, గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని ,పెండింగ్ ట్రాన్స్:పోర్ట్ చార్జీలు చెల్లించాలని, టెండర్ ధాన్యం, తదితర విషయాలలో సహకరించాలని కోరారు.

# 26న చలో కలెక్టరేట్ సిపిఎం పోరుబాట

*మునగాల మార్చ్ 25 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రేపు 26న సిపిఎం పోరుబాట చలో కలెక్టరేట్ ముందు ధర్నాకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం స్థానిక సిపిఎం పార్టీ సుందరయ్య స్మారక భవనములో ముఖ్య కార్యకర్తల సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇస్తామని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మాటలు చెప్పటం తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. ఎస్సారెస్పీ కాలువ కింద ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసే ప్రయత్నం ఇంతవరకు ప్రభుత్వం చేయలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా 12 వేల



రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మండల కమిటీ సభ్యులు బోళ్ల కృష్ణారెడ్డి, మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, వీరబోయిన వెంకన్న, ఎర్రవెల్లి ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు




## మీసేవ సర్వర్ మొరాయింపు

# అందని సర్టిఫికెట్లు ఆందోళనలో దరఖాస్తుదారులు

*అనంతగిరి మార్చి 25 ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో మండల రెవిన్యూ కార్యాలయానికి ఒక్కసారిగా దరఖాస్తుల తాకిడి పెరిగింది. నివాస, కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు మీసేవ ద్వారా పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 5వ తేదీ చివరి గడువు కావటం మధ్యలో ఉగాది, రంజాన్ పండుగలకు ప్రభుత్వ సెలవులు ఉండటంతో అర్హులైన వారు మీసేవలకు, మండల కార్యాలయాలకు క్యూ కట్టారు. అయితే మండల రెవిన్యూ కార్యాలయాంలో సర్వర్ మొరాయిస్తూ సిబ్బందికి, దరఖాస్తుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. దీంతో తహశీల్ సిబ్బంది దరఖాస్తుదారుల వత్తిడితో తలలు పట్టుకుంటున్నారు. ఎం చెప్పాలో, ఎం చేయాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. రాత్రింబవళ్లు మండల కార్యాలయంలో తిష్టవేసి సర్టిఫికెట్ల తయ్యారీలో నిమగ్నమైయ్యారు. అయితే సర్వర్ ఎప్పుడు పనిచేస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దరఖాస్తుదారులు మాత్రం సర్టిఫికెట్ల కోసం కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకొని సర్వర్ సమస్యను పరిష్కరించాలనే విన్నపాలు వెల్లువెత్తుతున్నాయి. గడువు దగ్గర పడినందున ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దరఖాస్తు చివరి తేదీని పొడగించాలని ప్రజలు కోరుతున్నారు.

# లక్కవరం నూతన వివో అధ్యక్షురాలు ఎన్నిక

*అనంతగిరి మార్చి 25 ప్రభాత వార్త:*



మండల పరిధిలోని లక్కవరం గ్రామాల్లో మండల మహిళా సమైక్య అధికారి సీసీ లక్ష్మి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షురాలు ఎన్నిక జరిగింది. కాలపరిమితి ముగిసిన వివో అధ్యక్షురాలు తోపాటు గ్రూప్ అధ్యక్షురాలను మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో సంఘ బంధాల సమావేశం ఏర్పాటు చేసి నూతన వివో అధ్యక్షురాలుగా కూరపాటి సుగుణ ను ఎన్నిక చేసినట్లు సీసీ లక్ష్మి తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కొత్త సంఘం అధ్యక్షురాలను మార్చడం జరుగుతుందని దానిలో భాగంగానే లక్కవరం గ్రామంలో నూతన ఎన్నికల జరిగాయన్నారు.

# ప్రకృతి రత్న ఉగాది పురస్కారం

*నడిగూడెం, మార్చ్ 25, ప్రభాతవార్త:*



ఎన్ టీ ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) తెలుగు రాష్ట్రాల స్థాయి ప్రకృతి రత్న ఉగాది పురస్కారం అందుకున్నారు. బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి గోవర్ధనగిరి గోశాల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ చైర్మన్ శావాల దేవదత్ మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, పద్మశ్రీ యడ్లవల్లి వెంకటేశ్వరరావు, దక్షిణ భారత రాష్ట్రాల ప్రకృతి సాగు నిపుణులు టి. నాగరాజు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు గోపయ్య స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ పురస్కారం తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ప్రకృతి వ్యవసాయం చేయాలని తాను చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కృషి ఫలితంగా ఈ పురస్కారం లభించిందన్నారు.

# డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి తీరని లోటు.

*కోదాడ, మార్చి 25, ప్రభాతవార్త:*



పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడ ప్రజలకు తీరని లోటు అని పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. మంగళవారం పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రామకృష్ణారెడ్డి అప్పుడున్న సదుపాయాలతో వైద్య వృత్తిని డబ్బుతో కాకుండా నామమాత్రపు ఫీజులతో ఎంతోమంది పేదలకు సేవా గుణంతో వైద్య సేవలు అందించి పేదల డాక్టర్ గా పేరు పొందారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వేనేపల్లి సత్యనారాయణ, క్లబ్ ఈసీ మెంబర్ కారు మంచి సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం



*. కోదాడ, మార్చి 25, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మరొకసారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో బీసీ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడో యాత్ర, ఎన్నికల హామీ లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టడం, దానికి ప్రతిపక్షాలు ఆమోదించడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకింగ్ గానే వాడుకొని వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని, ఈ దేశంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న బీసీలను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి బీసీ సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పార్లమెంటులో కూడా అన్ని రాజకీయ పార్టీలు సహకరించి బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలన్నారు. ఈ సమావేశంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసు ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, యాదవ సంఘం నాయకులు చిమాట శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది

*చిలుకూరు మార్చి 25 ప్రభాతవార్త*



జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని విద్యార్థులు సమయపాలన పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజ స్ నందు లాల్ పహార్ అన్నారు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ నరసింహాతో కలిసి కలెక్టర్ పహార్ సందర్శించారు పాఠశాలలో మెనూ సక్రమంగా పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థి స్థాయి నుండి చెడు అలవాట్లకు దూ మంచి స్థాయికి ఎదగాలని కోరారు అనంతరం విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ ఉపాధ్యాయులు రాజారావు కోదండ రామయ్య వెంకటేశ్వర్లు ఆదినారాయణ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

*నడిగూడెం, మార్చి 25, ప్రభాత వార్త:*



కరివిరాల మోడల్ స్కూల్లో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై అజయ్ కుమార్ విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల విషయంలో వి అవగాహన పెంపొందించుకొని ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఏఎస్ఐ మల్సూర్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

*అనంతగిరి మార్చి 24 ప్రభాత వార్త :*

బొజ్జ గూడెం తండా గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ



పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిబద్ధతతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, సీనియర్ నాయకులు డేగా కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామ, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, బొజ్జగోడం తండ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బొజ్జగూడెం తండా గ్రామశాఖ ధరావత్ సైదులు, సూక్య నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజీవ్, గ్రామ సీనియర్ నాయకులు బలరాం, కాంతారావు, పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

*నడిగూడెం, మార్చ్ 25, ప్రభాతవార్త*

:ప్రజా సమస్య లు పరిష్కరించాలని, రైతాంగ సమస్యలు ఎన్నికల హామీలు అమలు చేయాలని బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పరిష్కరించడం లో ఆలస్యం జరుగుతుందన్నారు. పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య తీవ్రమవుతుందన్నారు.

## 28న ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



*బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త:*

మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో రాజకీయాలకతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బ్రాహ్మణపల్లి చౌరస్తాలో ధర్నాకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడం మూలంగా ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రవెల్లి జూలూరు మధ్యన మూసీ నదిపై అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనుల వల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు బీబీనగర్ పోచంపల్లి మధ్యన రాకపోకలు బంద్ అవుతున్నాయని అన్నారు. జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. గ్రామ సభల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్ రెట్టింపు, పెళ్ళికానుక షాదీ ముబారక్ లకు చెక్కులతో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు 2500/ రూపాయల చొప్పున, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు పంపిణీ చేయాలని అన్నారు. రాయరావుపేటలో సర్వేనెంబర్ 178 ప్రభుత్వ భూములు ఆ గ్రామానికి చెందిన పేదలకు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. బీబీనగర్ లో ఆస్తి పన్ను చెల్లించిన ఇండ్ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, లిప్రసి కాలనీలో ఉన్న డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించి వేరేచోట ఏర్పాటు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం జరిగేటటువంటి ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, నాయకులు ఆకుల రమేష్, గొలనుకొండ బాలరాజు, నోముల ఎల్లారెడ్డి, శాసనం కృష్ణారావు, లింగాల బాలయ్య, బానోత్ కుమార్, శ్రీను, తోకల గణపతి, రంగులాల్ తదితరులు పాల్గొన్నారు.




## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ప్రభుత్వ విప్ కు ఆహ్వానం పలికిన నాయకులు

*బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త*



:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విగ్రహ కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ మార్చి 25 ప్రభాతవార్త*



:భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకై ఈ నెల 28న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డిపిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా దేవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు సమస్యల నిలయముగా మారిందని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నా లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందడంతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని, సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని, మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక వ్యతిరేక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్షేమ బోర్డును ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దాని రక్షి ంచుకోవాల్సిన బాధ్యత కార్మికుల పై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు ఈ నెల 28న ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సహాయ కార్యదర్శి బీరకాయల మల్లేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు చేరాల లింగయ్య, కొల్లూరి మల్లేష్, దుబ్బాక సంజీవ, జహంగీర్, బాలరాజు, సందయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

*మోత్కూర్ మార్చి 25 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ మోత్కూర్ విచ్చేసిన సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, డిగ్రీ కళాశాల, బస్ డిపో, ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ డిగ్రీకళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేక తమ చదువులను ఇంటర్మీడియట్ వరకే స్వస్తి చెప్పావలసి పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో లేకపోవడం గ్రామీణ ప్రాంతాల పేద, మధ్యతరగతి విద్యార్థులు తమ చదువులకు పదోతరగతి వరకు పూర్తి చేసుకొని సరైన రావాణా మార్గాలు లేక ఉన్నత విద్యను కోల్పోతున్నరన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1989 సం.. లో మోత్కూరు కు మంజురైన ఆర్టీసీ బస్ డిపో ఇక్కడ నాయకుల మధ్య ఐక్యత లేక అప్పటి వరంగల్ (ప్రసుతం మహబూబాబాద్ ) జిల్లా తొర్రూరు కు వెళ్లిపోయిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డిగ్రీ కళాశాల, డిపో ఏర్పాటు కృషి చేయాలని శ్రీనివాస్ గౌడ్ కలెక్టర్ కు ఇచ్చిన పత్రాన్ని ఆయన సానుకూలంగా స్పందించి డిగ్రీ, డిపో ప్రభుత్వ దృష్టికి పోయి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, ఎస్.సి.ఎస్.టి బీసీ నాయకులు ఎర్రవెల్లి నాగేశ్వరరావు, ఎడ్ల భగవంత్, బద్దుల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

*ఆత్మకూరు (ఎం) మార్చి 25 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఐకెపి, మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొని నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు ఇస్తానని చెప్పి ఇవ్వకపోగా పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే చిత్తశుద్ధితో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అలాగే ఎండిపోయిన పంట రైతులకు తగిన నష్ట పరిహారం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఎకరాకు రూ.30000 వేల రూపాయలు ఇవ్వాలని, రైతులకు రైతుబంధు, రైతు బీమా వర్తింపజేయాలన్నారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వంటిపెంటి గోపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి గునె బోయిన స్వామి, రైతు సంఘం నాయకులు నాయిని రాంరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, సంగాపాకస్వామి, నాయిని యాదిరెడ్డి, నవ్య శ్రీ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*మోత్కూర్ మార్చి 25 ప్రభాతవార్త*

మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు మండల సర్వేలు వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారిని గుర్తించి, లబ్ధిదారులను గుర్తించి, త్వరగా ఎంక్వయిరీ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్, మరియు సిబ్బందితో, సమీక్ష సమావేశం నిర్వహించి ఎల్ఆర్ఎస్ ని వేగవంతం చేయాలని ఆదేశించారు



# గ్రామాలలో వీధిలైట్ల ఏర్పాటు సంతోషకరం

**మునుగోడు,25మార్చి,ప్రభాతవార్త:** గ్రామాలలో అలుముకుంటున్న చీకట్లను పారద్రోలి వెలుగునిచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం సంతోషకరమని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమస్తాన్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే అందించిన 28 వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయలేదని, అందుకు నిధులు కేటాయించక పోవడంతో గ్రామాలన్ని అంధకారంలో మునిగాయన్నారు. రాత్రి సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురయ్యేవరని అన్నారు. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వీధిలైట్లు అందించిన వీధిలైట్ల ఏర్పాటుతో రాత్రికూడా పట్టపగలులాగే ఉందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామిగౌడ్, మాజీ సర్పంచ్ ముంత యాదగిరి,



నాయకులు జాజుల శంకర్, అందుగుల భాస్కర్, అందుగుల మారయ్య, తుపాకి పార్వతమ్మ, ముంత గణేష్, పంతంగి వెంకటయ్య, మంగదుడ్ల నర్సింహ్మ, జాజుల రవి, పగిళ్ల లింగస్వామి, శేఖర్, ముంత లక్ష్మయ్య, జాజుల మారయ్య, ముంత లింగస్వామి, పంతంగి యల్లయ్య, ముంత మారేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎస్‌సి బ్యాచ్ స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం

**చండూరు,25మార్చి,ప్రభాతవార్త:**



వారంతా పదవ తరగతి చండూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. నేడు 50 సంవత్సరాలు గడిచిన తరువాత వాళ్లందరూ ఒకే చోట కలుసుకుని తమతమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ పలకరింపులతో మధురానుభూతులను నెమరువేసుకున్నారు. చిన్ననాడు చేసిన చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ అంతా ఆనందంగా గడిపారు. 1974-75 సంవత్సరంలో పదవ తరగతి చదువుకుని మంగళవారం ఆత్మీయ సమ్మేళనం హైద్రాబాద్‌లో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ గద్దర్ ,ప్రజా గాయకుడు కాసాల నర్సి రెడ్డి హాజరయ్యారు. అదేవిదంగా చీఫ్‌గెస్‌గా నాటి గురువు పాంపాటి మధుసుధన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం భిక్షమయ్య, ఇడికుడ రామచంద్రం, తోట రంగయ్య, పున్న వెంకటేశం, గోన రామారావు, విష్ణువర్ధన్, బాబురావు, చెరుపల్లి మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసుతులపై అధికారులతో తహసీల్దార్ సమీక్ష సమావేశం

**మర్రిగూడ,25మార్చి,ప్రభాతవార్త:**




మండలంలో త్రాగు, సాగు నీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలపై ఆయా శాఖల అధికారులతో మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. నిరంతరం ప్రజా వినియోగం సంబందిత అవసరాలను ఎప్పటికప్పుడు సంబందితశాఖ అధికారులు చర్యలు తీసుకునేందుకు సమయపాలన పాటించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జిసి మున్నయ్య, ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏవో సాహస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు యరుగండ్లపల్లిలో ఉచిత వైద్య శిభిరం

**మర్రిగూడ,25మార్చి,ప్రభాతవార్త:** మండలం లోని యరుగండ్లపల్లి గ్రామంలో నేడు మాల్ పీపుల్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో డా.భాస్కర్, వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులచే ఉచిత వైద్యశిభిరం నిర్వహించ బడుతుందని గ్రామీణ వైద్యులు కంభంపాటి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరంలో పాల్గొని ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

**మర్రిగూడ,25మార్చి,ప్రభాతవార్త:**



మనుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో దామెరభీమనపల్లి గ్రామంలో పలువురికి మంజూరు అయిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పంపిణి చేశారు. పెంబల పవన్‌కు రూ.448వేలు, మలిగిరెడ్డి రజనీకాంత్‌రెడ్డికి రూ.19,500, మలిగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డికి రూ.8500ల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గొడ్డేటి నరసింహ, గ్రామ మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మలిగిరెడ్డి గోపాల్‌రెడ్డి చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల జగాల్‌రెడ్డి, జిల్లా శంకర్, ఐతరాజు పాపయ్య, కొండూరు శేఖర్‌గుప్తా, చెక్క సురేష్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి దేవాలయం ముస్తాబు

**చండూరు,25మార్చి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు (లకినేనిగూడెం) గ్రామంలోగల శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని ఏప్రిల్ 6వ తేదీన శ్రీ సీతారామ కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు ఏర్పాట్లను చేస్తున్నారు. దేవాలయాన్ని రంగులతో ముస్తాబు చేస్తున్నారు. దేవాలయ నిర్మాణదాత బొక్క భీమ్‌రెడ్డి మంజుల దంపతుల సహకారంతో దేవాలయానికి తిరిగి నూతనంగా రంగులు వేసి స్వామివారి కళ్యాణానికి ముస్తాబు చేస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

...ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,25మార్చి,ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని చింతపల్లి ఎస్ఐ బీమనమోని యాదయ్య అన్నారు. పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా మంగళవారం ఆయన మదురసలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ఉపవాసదీక్ష విరమణ ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో అన్నివర్గాల ప్రజల్లో సమానత్వం నింపేందుకు ఇఫ్తార్ విందులు దోహద పడతాయని అన్నారు. ఐక్యత చాటిచెప్పేందుకు ఇలాంటి కార్య క్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కుర్మపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎస్‌కె సలీం, మాజీ కోప్షన్ సభ్యులు ఎండి జహంగీర్, రియాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముషావర్, గోవిందు రవికుమార్, రాధాకిషన్, యాసిన్‌బాబా, చెట్లపల్లి హరిప్రసాద్, ఇబ్రహిం సాబ్, గౌస్‌సాబ్, మదర్స కమిటి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానోపాద్యాయుని సస్పెన్షన్ ఎత్తివేయాలి

...సముద్రాల నగేష్



**చింతపల్లి,25మార్చి,ప్రభాతవార్త:** నెల్వాలపల్లి ప్రధానోపాద్యాయుడు, తపస్ మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్‌పై సస్పెన్సన్ ఎత్తి వేయాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో అక్రమ డిప్యూ టేషన్‌లపై ప్రశ్నిస్తే సస్పెండ్‌లు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక ఉపాద్యాయ సంఘానికి మద్దతుగా మండల, జిల్లా విద్యాధికారులు కలిసి తాము చెప్పినట్లు నడుచుకోకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరించడం, చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేయడం తగదన్నారు. నెల్వాలపల్లి స్కూల్లో ఇద్దరు మహిళా టీచర్‌ల మధ్యన జరిగిన చిన్న గొడవకు అతడిని బాధ్యుడిని చేయడం అధికారుల దివాళాకోరుతనంకు నిదర్శనమన్నారు. చాకలిశేరిపల్లి పాఠశాలలో ఒక మహిళా టీచర్‌పై పాఠశాల సమయంలో చౌల్లతండాలో పనిచేసే ఇద్దరు మహిళా టీచర్లు గత డిసెంబర్‌లో దౌర్జన్యం చేస్తే తూతూ మంత్రంగా విచారణ జరిపిన అధికారులు నెల్వాలపల్లి హెడ్మాస్టర్ విషయంలో కుట్ర పూరితంగా సస్పెండ్ చేయడం ధారుణమన్నారు. లోకాయుక్తలో డిఈవోపై నెల్వాలపల్లి గ్రామస్తులు అక్రమ డిప్యూటేషన్‌లపై పలు ఫిర్యాదులు చేయడంతో పై అధికారులు వేసే మొట్టికాయలకు తట్టుకోలేక ఫిర్యాదులను వెనక్కి తీసుకోండని ప్రధానోపాద్యాయుని బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. గ్రామస్తులు చేసిన ఫిర్యాదుకు ఒక హెడ్మాస్టర్‌కు సంబంధం ఏంటని ప్రశ్నించారు. వారికి అనుకూలమైన ఎంఈవోలను ఎంక్వైరీలకు పంపించి ప్రశ్నించే గొంతుకలను నులిమే ప్రయత్నాలు చేసిన డిఈవోపై జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతి అధికారులపై వేటు వేయాలని ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. లేని ఎడల రాబోయే రోజుల్లో బిజెపి, ఏబివిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున్న ఎంఈవో, డిఈవో కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# ప్రజలను పట్టించుకోని ప్రభుత్వం...నీళ్లులేక ఎండిపోయిన పంటలు

### నష్టపరిహారం ఇవ్వాలి-సిపిఐ(ఎం) డిమాండ్

### తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా






**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25** ఇటీవల కాలంలో నీటి ఎద్దడికి నార్కెట్‌పల్లి మండలంలో సుమారు 2000 ఎకరాలు వరి పంట ఎండిపోయిందని ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న,మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో అన్ని గ్రామాలు సర్వే చేసి మంగళవారం నార్కట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ10 సంవత్సరాలుగా గ్రామాలలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,రేషన్ కార్డు లేకపోవడం వలన సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని అన్నారు.పెన్షన్లు రూపాయలు 2000/ నుంచి 4 వేలకు పెంచుతామనే మాట బూటకమని అన్నారు,అదేవిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు.ప్రభుత్వం ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిగూడెం లో నిర్మాణంలో ఉన్న సర్వీస్ రోడ్డును తొందరగా పూర్తి చేయాలని,అట్లాగే నార్కట్‌పల్లి టౌన్‌లో డ్రైనేజీ వేసి డబల్ రోడ్డు పూర్తి చేయాలని, దీనివలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని అన్నారు.నార్కట్ పల్లి నుండి మాంద్రకు,ఏపీ లింగోటం నుండి పరడకు, వెల్లంల నుండి ఔరవానికి వెళ్లే రోడ్డు,మండలంలో అన్ని గ్రామాల లింకు రోడ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నార్కట్‌పల్లి చెరువును టూరిజం ప్రాజెక్టుగా మార్చాలని ఔరవాణి,బి వెల్లంల గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కూలిపోయే దశకు చేరాయని పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల పంపిణీ చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తొండ్లాయి,చెరువుగట్టు,ఎల్లారెడ్డిగూడెం ఇతర గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచి పట్టాలివ్వాలని,పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు విడుదల చేయాలని, గ్రామాలలో తీవ్రమైన సమస్యలు నెలకొన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు కనీసం స్పందన లేదని తెలిపారు.నార్కట్‌పల్లి మండల ప్రజా సమస్యలపై ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, సోమనబోయిన సైదులు,బొల్లెద్దు సైదులు,కట్ట రామచంద్రం,భగవంత రెడ్డి,శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు,శ్రీను,అలుగుబెల్లి లింగారెడ్డి, పంగ బిక్షం, దామర గోపాల్, సాత్విక్, శంకర్, అంతటి సత్యనారాయణ, యాదయ్య,చారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి




**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 25** నకిరేకల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న మురికి కాలువలు సిసి రోడ్లుళి!!తీ రోడ్లు మంచినీటి తదితర సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమాలకు సిద్ధమవుతాం అని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు నకిరేకల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ మండలంలో అర్హులైన నిరుపేదలు పెట్టుకున్న దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు వితంతు వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని అదేవిధంగా గ్రామంలో లింకు రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మాణం చేయాలి . మరియు 28 న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహా మహాధర్నా నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పట్టణ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులుకొప్పుల అంజయ్య చిన్నబోయిన నాగమణి బహు రోజు ఇందిరా ఒంటెపాక కృష్ణ ఎరకలి అంజయ్య పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల లింగయ్య గింజల లక్ష్మి ్మ గురుజస్వరూప పాలడుగు పరమేష్ బొడ్డుపల్లి లక్ష్మీ ్మ నరసయ్య సాకుంట్ల నరసింహ మర్రి వెంకటయ్య యానాల వెంకట రంగారెడ్డి బండమీది ఎల్లయ్య పన్నాల శశికళ ఏర్పుల తాజేశ్వర్ దోరేపల్లి ఎల్లయ్య శాఖ కార్యదర్శి మరి ఎల్లయ్య షాబాద్ బిక్షం రెడ్డి మాచర్ల బిక్షం గ్యార సైదులు ఒంటె పాక లక్ష్మ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎకరానికి ముప్పై వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

**చిట్యాల, మార్చి 25, ప్రభాతవార్త** అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పిలాయిపల్లి , ధర్మారెడ్డి పల్లి వంటి చిన్న నీటి కాలువలతో పాటు ఉదయ సముద్రం, యస్ యల్ బి సి వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే జిల్లాలో కరువు తీవ్రత ఇంతగా ఉండేది కాదని అన్నారు. వరి పంట పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కృష్ణా నాయక్ కు వినతిపత్రం అందజేశారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్ట సరోజ, అరూరి శ్రీను, పామనుగుళ్ళ అచ్చాలు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, నకిరేకంటి రాములు, గుడిసె లక్ష్మి ్మ నారాయణ, లడే రాములు, మాదరగోని వెంకన్న, నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు, ఉయ్యాల సత్తయ్య, వడ్డెపల్లి ఎల్లయ్య, రుద్రారపు పార్వతమ్మ, పాలమాకుల అర్జున్, జిట్ట స్వామి, రూపని ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగస్తుల జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 25*



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మూసి రోడ్డు నందు గల నకిరేకల్ నియోజకవర్గ రిటైర్డ్ ఉద్యోగస్తుల సామూహిక జన్మదిన వేడుకలు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై దైద రవీందర్న్లి. ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం జిల్లా కార్యదర్శి బాధని లింగయ్య గౌడ్ రిటైర్డ్ తినివీ రవీందర్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సోమయ్య సహాయ కార్యదర్శి బిక్షంరెడ్డి ట్రెజరర్ శివకోటి ఆంజనేయులు పోతుల వెంకట్ నారాయణ దేవులపల్లి నరసింహ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి బత్తుల యాదగిరి రెడ్డి శంకర్ రెడ్డి లక్ష్మ్మమ్మ ఎల్లమ్మ నాగయ్య మరియు పెద్ద ఎత్తున రిటైర్డ్ పెన్షన్ దారులు హాజరైనారు




# రాత్రివేళ అంధకారం.. ప్రమాదాలకు సంకేతం

*చిట్యాల రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ స్టేజి వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఆగ్రామానికి వెళ్లే కూడలిలోని డివైడర్ మధ్యన రహదారి గుత్తేదారు సంస్థ ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు గత కొన్ని నెలలుగా వెలగకపోవడంతో రాత్రిపూట అంధకారంలో నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై రాత్రి వేళల్లో పాదచారులు, వాహనదారులు రోడ్డు దాటే సమయంలో వాహనచోదకులకు వారు కనిపించకపోవడంతో ప్రమాదాలకు సంకేతంగా మారనుంది. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి విద్యుద్దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ, వాహనదారులు కోరుతున్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పూజర్ల శంభయ్య మూడోసారి ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన గాజుల సుకన్య శ్రీనివాస్



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 25** నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడిన గాజుల సుకత్యెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి సబండ వర్గాల ప్రజలను తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నడిపించి నకరికల్లు తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలు ఊహించితెలంగాణ జేఏసీ చైర్మన్ మరియు తెలంగాణ బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నకిరేకల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పూ జర్ల శంబయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మరియు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

# ఆశావర్కర్ల అక్రమ అరెస్టు సరికాదు



**చింతపల్లి,25మార్చి,ప్రభాతవార్త:** సిఐటియు ఆధ్వర్యంలో ఆశావర్కర్లు తమ హక్కుల సాధన కొరకు శాంతి యుతంగా చలో హైద్రాబాద్ కమీషనరేటన ధర్నాకు వెళుతున్న వారిని ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఆశా కార్య కర్తలు మండల కేంద్రం లోని ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేల అమలు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయడంలేదని విమర్శించారు. ఈఎస్ఐ, ప్రమోసన్లు, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కారం చేయకుండా జిల్లా వ్యాప్తంగా వారిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.రిటెర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, టార్గెట్‌రద్దు నిర్థిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఈ పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పుష్పలత, విమల,పద్మ, నాగమణి, లావణ్య, కలమ్మ, విజయ, యం.పుష్పలత, సునీత, సుజాత, పాల్గొన్నారు.




# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### ముగ్గుల పోటీలలో గెలుపొందిన దీప్తి నర్సింగ్ విద్యార్థినీలకు బహుమతుల ప్రధానం చేసిజిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

**నల్గొండ ప్రభాతవార్త మార్చి 25** క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్టా శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారుప్రపంచ క్షయ వ్యాధిని పురస్కరించుకొని జిల్లా టీబీ కంట్రోల్ సొసైటీ రివర్ నిమ్స్ హాస్పిటల్ నల్గొండ వారు సంయుక్తంగా నిర్వహించిన క్షయ నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు జిల్లా టీవీ కంట్రోల్ సొసైటీ గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా దీప్తి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నర్సింగ్ విద్యార్థినీలు ప్రథమ బహుమతిని గెలుపొందారు. బహుమతులను అందజేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని గుర్తించి వ్యాధిగ్రస్తులకు తగిన మందులను అందజేయడం జరుగుతుంది తెలిపారు. క్షయ వ్యాధి పూర్తి నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతున్నారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. బహుమతులు గెలుపొందిన వారిలో శ్రీజ



మల్లీశ్వరి ప్రసన్న మొదటి బహుమతిని గెలుపొందగా దీప్తి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కొండేటి మల్లయ్య, ప్రిన్సిపాల్ జయకుమారి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు చదువుతో పాటు సోషల్ యాక్టివిటీస్ లో పాల్గొని వారి యొక్క ప్రతిభను నిరూపించుకొని ప్రతి ఒక్క కార్యక్రమాలలో పాల్గొని కాలేజీ యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. బహుమతులు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దేవరకొండలో బ్రాహ్మణ భవనం ఏర్పాటు చేయాలి

### రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షులు దేగం భాస్కర శర్మ



**దేవరకొండ, మార్చి 25, ప్రభాతవార్త:** దేవరకొండలో బ్రాహ్మణ భవనాన్ని ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ దేగం భాస్కరశర్మ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో కోదండ రామాలయంలో ఏర్పాటుచేసిన ఉగాది పండగ పురస్కరించుకొని శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేవరకొండకు సుదీర్ఘ చరిత్ర ఉందని గుర్తు చేశారు. బ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. బ్రాహ్మణ పరిషత్ కు కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. బ్రాహ్మణ విద్యార్థుల చదువులకు బ్రాహ్మణ భవన నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. విశ్వ వాసు నామ సంవత్సరం అంతా శుభం జరుగుతుందని, వర్షాలు కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండుతాయి అన్నారు. సూర్య భగవానుడి ఆశీస్సులతో అంతా మంచి జరుగుతుందన్నారు. దేవరకొండ బ్రాహ్మణ సంఘం భవనానికి రూ. 51 వేల విరాళం ప్రకటించారు. వచ్చే సంవత్సరం ఉగాది నాటికి పంచాంగ ఆవిష్కరణ నూతన భవనంలోనే జరుపుకునేలా అందరూ కృషి చేయాలన్నారు. దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కురుమేటి రవి ప్రసాద్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ, సురభి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శర్మ, వైద్యుల కృష్ణమూర్తి శర్మ, గాదే గిరిధర్ రావు, గంప ప్రవీణ్ శర్మ, సాయి విశ్వనాథ్ శర్మ, భాస్కర శర్మ, బిక్షపతి శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి భాస్కర శర్మను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## హామీలు అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

### రైతుల ధాన్యం బోనస్ అంతా బోగస్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్గూరి వల్లపు రెడ్డి పెద్ద

**అడిశర్లపల్లి 25, మార్చి ప్రభాత వార్త:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులను, వ్యవసాయ కూలీలను నట్టేట ముంచిందని మాజీ పిఎసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్గూరి వల్లపు రెడ్డి అన్నారు, మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు యెల్గూరి వల్లపురెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకోండి... మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇస్తుందని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు, అసెంబ్లీలో ఇప్పటికే రుణమాఫీ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి ఓటు వేయించుకొని ఇప్పుడు మాట మారుస్తున్నారని ఆయన అన్నారు, మండలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి రైతుకు ఎకరంకు 15000 వారి ఖాతాలో జమ చేస్తామని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి అన్నారు, స్థానిక ఎమ్మెల్యే మండలంలోని రైతులందరికీ బోనస్ అందించామని మాట్లాడడం విడ్డూరంగా



ఉందన్నారు, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు బోనస్ అనేది అంతా బోగస్ అని ఆయన అన్నారు, మండలంలో 820 మంది రైతులకు గాని 90 మంది రైతులకు బోనస్ అందినట్లు ఆయన తెలిపారు, 11 900 మంది రైతులకు గాను కేవలము 5965 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని మిగతా అర్హులైనటువంటి రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు, టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే నియోజకవర్గం నుంచి ప్రతి మండల కేంద్రంలోని జిల్లా కేంద్రాలకు డబల్ రోడ్డు నిర్మాణాలు చేశామన్నారు, స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ మండలంలో రోడ్డు సౌకర్యాలు లేదని చెప్పడం సరికాదని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అర్వతల్లి సరిత నర్సింహ, బీసీసెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, సీనియర్ నాయకులు మాద సుధాకర్ గౌడ్, రాయనబోయిన శీను, ఎర్ర యాదగిరి, మారుపాక జగన్, గోలిగిరి, దేపావత నరేందర్. దామోదర్, చిలుముల అనిల్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిని వృధా చేయవద్దు : యంఈఓ

*కట్టంగూర్ మార్చి 25, ప్రభాతవార్త*

సమస్త జీవకోటికి ప్రాణాధారమైన సంరక్షి ంచుకోవాలని నీటి వృధాను అరికట్టాలని, నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యాసరచన వక్తృత్వ చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నీటి సంరక్షణ వినియోగం తదితర అంశాల గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నీటి యొక్క అవసరాలు పెరిగాయని కానీ నీటి లభ్యత తగ్గిందని భూగర్భ జలాలు ఇంకిపోవడం వలన ఈ సమస్య ఏర్పడిందని వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా మనం ఏర్పాటు చేసుకోవాలని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల ఉపాధ్యాయులు కొంక ఆంథోనీ, విజయ్ కుమార్, పంతంగి విఠల్ కుమార్, యం.ఏ. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మినీ జాబ్ మేళ

*నల్గొండ ప్రభాతవార్త మార్చి 25*

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు పలు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగులను కల్పించుటకు 27.3.2025 న. ఉదయం 10 .30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐటిఐ క్యాంపస్. నల్లగొండలో జాబ్ మేళా నిర్వహించునున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. పద్మ తెలిపారుఇట్టి జాబ్ మేళ లో ఎంపిక కాబడిన వారు నల్లగొండ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయవలసి ఉంటుంది వారికి నెల జీవితం నెలకు రూ. 10000 నుండి 25.000 వరకు ఉంటుందిఇట్టి ఉద్యోగాలకు [illegible] నుండి డిగ్రీ/[illegible] మరియు ( ఈ ఈ ఈ. ఈసీఈ) చదివిన 18. 35 సంవత్సరాల వయసు గలవారు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేటా మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము ఐటిఐ క్యాంపస్ నల్గొండకు హాజరు కాగలరుమరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 7893420435/ 70 95 61 29 63

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా కందిమల్ల నాగమణి రెడ్డి

*నల్గొండ ప్రభాతవార్త మార్చి 25*



నల్లగొండ పట్టణానికి చెందిన కందిమల్ల నాగమణి రెడ్డి మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయ్యారు. మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ఆధారంగా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు రాష్ట్రకార్య దర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ ను పటిష్ట పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తన నియామకానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిడ్డి వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావుకు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల సుకన్య ,దుబ్బ రూపకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధిహామీ కూలీలకు ఆపదమిత్ర అవగాహన



**ప్రభాతవార్త :తిప్పర్తి** మండలంలో మామిడాల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఆపదమిత్ర వాలంటరీగా మామిడాల గ్రామానికి చెందిన గోనె కరుణాకర్ ప్రథమ చికిత్స పై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా గోనె కరుణాకర్ మాట్లాడుతూ ఉపాదామి కూలీలకు హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు. వడదెబ్బ తగిలినప్పుడు. పాముకాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. విపత్తులు ఎదురైనప్పుడు వరదలు భూకంపాలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పాము కాటు గాని తేలు కాటు గాని ఇంట్లో గ్యాస్ లీక్ అయినప్పుడు ప్రథమ చికిత్స చేసి ఎమర్జెన్సీ 108కు సమాచారం అందించడం ఆపద మిత్ర చేసే వాలంటరీ కార్యక్రమం అన్నారు గ్రామంలో గత 20 సంవత్సరాలుగా చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు గ్రామ శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్న కరుణాకర్ ని గ్రామస్తులు గ్రామ పెద్దలు అభినందించారు

# సమస్త మానవాళి భగవంతుని సంతానమే

**- అందరు భగవంతుని అనుగ్రహమునకు అర్హులు**
**- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి**

*మేళ్లచెరువు మార్చి 25 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవముల కార్యక్రమాలలో భక్తులనుద్దేశించి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి మాట్లాడుతూ సమస్త మానవాళి భగవంతుని సంతానమేనని, అందరు భగవంతుని అనుగ్రహమునకు అర్హులేనని ఆశీర్వదించి మంగళ శాసనములు చేశారు. మై హోం ప్రాంగణంలోగల పవిత్ర దేవాలయంలో, పవిత్ర గోశాలలో ప్రతి నిత్యం నిష్టతో, నిబద్ధతో, భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం వలన స్వామివారి అమ్మవార్ల అనుగ్రహము సంపూర్ణంగా లభించి పరిశ్రమ దినదినాభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భారతదేశం అంతటా సత్ సంప్రదాయంగా అనేక భగవత్ ఆలయములు ఆగమ పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్మించి నిత్య పూజా కార్యక్రమాలు, ఉత్సవములు సక్రమంగా, శ్రద్ధగా, భక్తిగా దేశ ప్రజలంతా నిర్వహించడం వలన భారతదేశం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశమునకు ఉజ్వల భవిష్యత్ ఉన్నదని, భారత్ ఇంకా గొప్పగా అభివృద్ధి చెందటం ఖాయమని మంగళ శాసనములు చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిళ రామానుజస్వామి, రామానుజ దాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణతోపాటు యాజమాన్య కుటుంబ సభ్యులు, పరిశ్రమ అధికారులు, పెద్ద సంఖ్యలో వేదపండితులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య మహిళ సంఘం కోశాధికారిగా వెంకటలక్ష్మి



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు గరిణె ఉమా శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ సమావేశంలో భాగంగా జిల్లా కోశాధికారిగా ఆలేటి వెంకటలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షురాళ్లుగా పి.ఝాన్సీ, జ్యోతి, రమాదేవిలను, సహాయ కార్యదర్శులుగా వి.శ్యామల, ఎన్.మణి, ఎం.పుష్ప, ఆర్.అనూరాధలను ఈ సందర్భంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి పాండు, మాశెట్టి అనంతరాములు, బచ్చు రామారావు, వంకాయల పద్మావతి, పొట్టుముత్తు సోమలక్ష్మి, గరిణె శ్రీధర్, ఓరుగంటి నర్సింహారావు, కరాలపాపారావు, పెండ్యాల నాగరాజు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 30న సన్నబియ్యం పంపిణీకి సిఎం హుజూర్‌నగర్ రాక

**- సిఎం పర్యటనకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు**
**- జిల్లా కలెక్టర్, ఎస్పీల ప్రత్యేక సమీక్ష, ఏర్పాట్ల పరిశీలన**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలుగు సంవత్సరాది ఉగాదిరోజున హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటించి డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందించే పథకాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి హుజూర్‌నగర్ పట్టణంలో సభలో ప్రారంభించనున్నారు. సిఎం పర్యటన అధికారికంగా ఖరారు కావడంతో రెండు రోజుల క్రితం హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ నివాసగృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సిఎం పర్యటనను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం అయ్యేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహాతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫణిగిరిగట్టు వద్ద సిఎం హెలిపాడ్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంభాలను పక్కకు జరిపి రవాణామార్గం సుగమం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే హెలిపాడ్ నుంచి సభావేదిక వరకు అప్రోచ్‌రోడ్డు వేయాలని, అలాగే బారికేడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అంతేగాకుండా సభకు వచ్చే రాష్ట్ర ప్రజాప్రతినిధులు, అధికారుల





పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. హెలిపాడ్ వద్ద అప్రోచ్ రోడ్డు పనులు ఈనెల 27లోపు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. సిఎం సభకు పెద్ద ఎత్తున జనం తరలి వచ్చే అవకాశం ఉన్నందున పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి అక్కడే వాహనాలను నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. పార్కింగ్ స్థలాలతోపాటు సభాస్థలి ప్రాంతం, ఫణిగిరి గట్టు నుంచి సభాస్థలి వరకు వచ్చే రహదారి మొత్తం ఎక్కడైనా గుంతలు ఉంటే పూడ్చి కంపచెట్లు వంటి వాటిని తొలగించి రోడ్డు విస్తరణతోపాటు ఫ్లడ్ లైట్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. అనంతరం హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన విషయమై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి హెలిపాడ్, పార్కింగ్, విఐపిలకు ప్రోటోకాల్ వంటి సూచనలు ఇవ్వడంతోపాటు సభావేదిక వద్ద తహసిల్దార్లకు ఇంఛార్జులుగా విధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరుతోపాటు మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సెక్టార్‌కు ఎంపిడివో లేదా ఎంపివోలను ఇంఛార్జులుగా నియమిస్తున్నట్లు తెలిపి పంచాయితీ సెక్రటరీలను ఈ విషయంలో సేవలు ఉపయోగించుకోవాలని ముఖ్యంగా హుజూర్‌నగర్ డివిజన్‌లోని గ్రామ పంచాయితీల సిబ్బంది ప్రజలకు వేసవి కాలం దప్పిక నుంచి ఉపశమనం పొందేందుకు త్రాగునీరు, మజ్జిగ అందించేందుకు విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. రాష్ట్ర సమాచారశాఖ, తెలంగాణ సాంస్కృతిక వారధి కళాకారులతో సభకు వచ్చిన ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేసే విధంగా కార్యక్రమాలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, కోదాడ ఆర్డీవోలు వి.శ్రీనివాసులు, కె.సూర్యనారాయణ, తహసిల్దార్లు నాగార్జునరెడ్డి, కమలాకర్, మంగ, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్‌రెడ్డి, విద్యుత్ డిఈ వెంకటకృష్ణయ్య, ఆర్అండ్ బి డీఈ రమేష్, ఏఈ రాంప్రసాద్, డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి, సిఐ జి.చరమందరాజు, ఎస్ఐలు ముత్తయ్య, చలికంటి నరేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఎరగాని నాగన్నగౌడ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 30న సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త*





హుజూర్‌నగర్ నియోజకవర్గ పర్యటనకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈనెల 30న ఉగాది రోజున రానున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక అధికార ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న సాయంత్రం 5గం.లకు బేగంపేట్ విమానాశ్రయం నుంచి బయలుదేరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 5.40ని.లకు ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలిపారు. అక్కడ నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూం ఇందిరమ్మ ఇండ్లను ఆయన 5.45 నుంచి 6.05ని.ల వరకు పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం ఆయన సాయంత్రం 6.15ని.లకు హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా బహిరంగ సభలో పాల్గొని ప్రజలకు సందేశం అందిస్తారని అలాగే రాష్ట్రంలో రేషన్‌కార్డుల ద్వారా ప్రభుత్వం అందించనున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని7.30ని.లకు ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం రేషన్‌షాప్‌ల ద్వారా అందించే సన్నబియ్యం పంపిణీ పథకం నా నియోజకవర్గంలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 30న జరిగే సిఎం పర్యటన, సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# హైవే ట్యాంకర్ ను ఢీకొన్న ఇన్నోవా ఇద్దరు మృతి

*అనంతగిరి మార్చి 25 ప్రభాత వార్త:*

ఖమ్మం కోదాడ జాతీయ రహదారిపై ఇనోవా కారు హైవే ట్యాంకర్ లారీనీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలం శాంతినగర్, బొజ్జ గూడ తండా గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన సోము కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి పద్మ, ఉపేందర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి నలుగురు పని నిమిత్తం ఖమ్మం వెళ్లి కోదాడ కు తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలోనే ఖమ్మం కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనులలో లారీ వాటర్ ట్యాంకర్ తో మొక్కలకు నీళ్లను కొడుతుంది. ఈ క్రమంలో లారీ ఒకేసారి ముందుకు మూవ్ ఇవ్వడంతో వెనక



నుండి కారు వచ్చి ఢీకొనట్లుగా స్థానికులు తెలుపుతున్నారు. దీంతో అక్కడికక్కడే సోము కృష్ణారెడ్డి అమ్మి రెడ్డి పద్మ మృతి చెందారని ఉపేందర్ రెడ్డి బ్రహ్మారెడ్డికి తీవ్ర గాయాలైనట్లుగా సమాచారం. మృతదేహాలను తరలించారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# చికిత్స పొందుతూ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థి మృతి

*తుర్కపల్లి ,మార్చ్ 25 ప్రభాత వార్త*

చికిత్స పొందుతూ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన ఆకుల బాలరాజు సుకన్యల కుమార్తె ఆకుల భార్గవి(19) గజ్వేల్ పట్టణంలో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నది. రెండు నెలల నుండి రెండు కిడ్నీల సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని



నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆకుల భార్గవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

**-జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి**

*మిర్యాలగూడ, మార్చి 25 ప్రభాతవార్త*



రానున్న వేసవిలో గ్రామాల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా పరిషత్‌ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాది హామీ సిబ్బంది, ఏపిఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అయన మాట్లాడుతూ వేసవిలోతాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, అస్తి ఇంటి పన్నుల వసూళ్లపై నిర్ణీత సమయంలో నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి వృదా నీరు అరికట్టేందుకు అవసరమున్న చోట పైప్‌లైన్ల లీకేజిలను అరికట్టేందుకుమరమ్మతులు, నల్లాల బిగింపు చేయడంతో పాటు అవసరమైతే



రైతుల నుండి అద్దె బోర్లు తీసుకునేలా కార్యాచరణ సిద్దం చేయాలన్నారు. మండలంలోని 30 గ్రామాల్లో తాగునీటి అవసరాల కొరకు డిఎంఎఫ్‌టి నిధుల నుండి రూ. 21.5లక్షల నిధులు మంజూరు చేసినందుకుఅయా గ్రామాల్లో నీటి ఇబ్బందులు లేకుండా పనులు వేగవంతం చేయాలన్నారు. 8 గ్రామాల్లో మాత్రమే ఉపాధి హామీ నిర్వహిస్తున్నారని, వరి కోతలు పూర్తయిన తర్వాత ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలన్నారు. వన నర్సరీలో నిర్ధిష్ట లక్ష్యాల ప్రకారం మొక్కలనుపెంచాలని, ఇప్పటి వరకు ప్రాపర్టీ టాక్స్ 92శాతం వసూలు చేశారని, మిగిలిన ట్యాక్స్‌లను ఈనెల 31లోగా వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పంచాయతీ అధికారి మైనేని రాఘరావు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, డిఈ ెంకట్‌రెడ్డి, ఏఈలు ఉమామహేశ్వరి, వరలక్ష్మి, సింధు, సుస్మిత, ఏపిఓ కళావతి, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ.

*మాడుగులపల్లి, మార్చి 25ప్రభాతవార్త*



మండలం లోని ఇసుక బాయిగ ూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, పెదనాన్న నిమ్మల బిక్ష రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని బిక్షా రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహ రెడ్డి ,వారితోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబాయ్య, నాయకులు గుర్రం వెంకటరెడ్డి, వంగాల వెంకట్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని డిసిపికి వినతి

*భువనగిరి రూరల్ మార్చి 25 ప్రభాతవార్త*



: భువనగిరి మున్సిపాలిటీలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం డీసీపీ అక్షాంశ్ యాదవును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదని, యువత మోటార్ వాహనాల సైలెన్సర్లు తొలగించి పెద్దగా సౌండ్ వచ్చే వాటిని బిగించి పెద్ద పెద్ద శబ్ద కాలుష్యం సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీంతో కొంతమందికి వినికిడి సమస్యలు ఏర్పడుతున్నాయని, ఈ సమస్యను నియంత్రించి యువతను క్రమశిక్షణలో వాహనాలు నడిపే విధంగా చూడాలని కోరారు. ఎల్లమ్మ గుడి నుండి వెన్నెల కాలేజీ వరకు బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రజలు ప్రమాద బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అభిలాష్, కార్యవర్గ సభ్యులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారనకై అవగాహన కార్యక్రమం

*మాడుగులపల్లి, మార్చి 25ప్రభాతవార్త*



.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డీఎస్పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐ, పి ఎన్ డి ప్రసాద్ , మండల పోలీసుల సహకారం తో మాడుగుల పల్లి గ్రామంలో, రోడ్డు ప్రమాదాల నిర్మూలన లో భాగంగా జిల్లా కళాజాత బృందం వారిచే ఆర్ఆర్ఆర్ కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పీ ప్రమాదాల నివారణకై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గంజాయి వల్ల యువతకు జరిగే నష్టాల గురించి ఎస్పీ తలపెట్టిన మిషన్ పరివర్తన్ మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి నట్లు ఎస్ ఐ క్రిష్ణయ్య తెలిపారు.

## మహిళా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు

*.మాడుగులపల్లి, మార్చి 25ప్రభాతవార్త*

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు (ఎస్ఎమ్ఎఎమ్ ) పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబా టులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఎమ్ శివరాం కుమార్, తెలిపారు. మండలానికి1. బ్యాటరీ స్ప్రేయర్లు 7 (జనరల్ 6, ఎస్ సి 1) 2. పవర్ స్ప్రేయర్లు 7 (జనరల్6, ఎస్‌సి1) 3 .ం ో ట ోవేటర్సు 5 (జనరల్ 4, ఎస్ సి 1)4. సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ 1 (జనరల్)5. డిస్క్ హం ో/కల్టివేటర్ /ఎం. బి ప్లౌ/చక్రాలు 5 (జనరల్4, ఎస్ సి 1)6. బండ్ ఫార్మర్ 1(ఎస్ సి )7. బ్రష్ కట్టర్ 1 (జనరల్ ). మొత్తంగా 27 పనిముట్లు మన మండలానికి వచ్చినవి కాబట్టి ఆసక్తి గల మహిళా రైతులు ధరఖాస్తు



ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబందిత పనిముట్లకు మాత్రమే), రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటో తో వీలైనంత త్వరగ మీ క్లస్టర్ పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారులకు అప్లికేషన్ అందజేయాలని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా రైతుల పేరు మీదనే ఉండాలని తెలిపారు

**మిర్యాలగూడ వార్త**

## మాజీ సర్పంచ్ అలెగ్జాండర్‌కు రూ.31 వేల అర్ధిక సహాయం

*మిర్యాలగూడ, మార్చి 25 ప్రభాతవార్త*



సహచర మిత్రుడు, మిర్యాలగూడ మండలం కాల్వపల్లితండా మాజీ సర్పంచ్ నామా అలెగ్జాండర్ అనారోగ్యంతో బాధపడుతుండగామిర్యాలగూడ మండల సర్పంచులఫోరం అధ్యక్షులు, శ్రీనివాస్‌నగర్ తాజా మాజీ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)అధ్వర్యంలో మంగళవారం బాధితుడిని పరామర్శించారు. అనంతరం అయనకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 31వేల అర్ధికసహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు బోగబోయిన రాజుయాదవ్, నూకపంగ శ్రీనివాస్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, ధనావత్ నెహ్రూ, ధనావత్ సైదానాయక్, ధనావత్ సూర్యనాయక్, మాలోతు రవి, భాణావత్ సైదానాయక్, దుండిగాల శ్రీనివాస్, ధనావత్ వెంకటేశ్వర్లు, మల్లికంటి రేణుబాబుతదితరులున్నారు

## చెస్‌లో వరల్డ్ రికార్డు కార్తికేయ సాధించడం అభినందనీయం

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, మార్చి 25 ప్రభాతవార్త*



చెస్‌లో నోబుల్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ గుండా కార్తికేయ సాధించడం మిర్యాలగూడ నియోజకవర్గానికి గర్వకారణమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్అర్ మాస్టర్ గుండా కార్తికేయ, తల్లిదండ్రులు మహాటీవి రిపోర్టర్ మహేష్, చంద్రకళ, కోచ్ మాశెట్టిదివ్యశ్రీలను అభినందించారు. తెలుగు రాష్ట్రాలోనే నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన కార్తికేయ, అంధ్ర రాష్ట్రానికిచెందిన నారా దేవాన్ష్ రికార్డు(11.59)ను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డుచెస్‌లో నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. పదేళ్ల మాస్టర్ కార్తికేయ చెస్‌లో నూతన రికార్డు సృష్టించి నోబల్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం అభినందనీయమన్నారు. కార్తికేయ మేథో వికాసానికి పదును పెడుతూ ప్రపంచ రికార్డునునెలకొల్పడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో కార్తికేయ ప్రపంచస్థాయి గ్రాండ్ మాస్టర్‌గా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్), కాంగ్రెస్ నాయకులు మహబూబ్‌అలీ, బెజ్జం సాయి, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో 1 నుండి 3 వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

నేరేడుచర్ల మార్చి 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను అత్యంత వైభవంగా ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు, వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నాబట్లకిషోర్ శర్మల ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి, లక్ష్మణ, ఆంజనేయ ,ద్వారపాలక గణపతి, సుబ్రహ్మణ్య, జీవధ్వజ ,పెద్ద ఆంజనేయస్వామి ,ముత్యాలమ్మ, పోతురాజు శిఖర ప్రతిష్టలు నిర్వహించనున్నారు, ఏప్రిల్ 1న విగ్నేశ్వర పూజ ,పుణ్యావాచనము



గోపూజ, రక్షాబంధనము, దీక్ష ధారణ పంచాంగవ్యపాసన, అగ్ని మదిన, అగ్ని ప్రతిష్ఠ, వాస్తు పూజ, వాస్తు హోమం, పర్యగ్నికరణ, సర్వతోభద్ర మండపారాధనలు, పూజలు, హోమములు, చతుర్వేద పారాయణాలు, విగ్రహాల ఊరేగింపు, మూలమంత్రానుష్టానములు, మృత్యు గ్రహణ, అంకురారోపణ, నీరాజన మంత్ర పుష్పము తీర్థ ప్రసాద వినియోగం, ఏప్రిల్ 2న పంచామృతాభిషేకాలు జలాధివాసము, బలి, హోమములు, దాన్యాశయ్యాధివాసములు, ఏప్రిల్ 3న యంత్ర ప్రతిష్టాపనలు, బింబ ప్రతిష్టాపనలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, కళ్యాణ్న్యాసము, కళా హోమము, దృష్టి దేను దర్శనము, ప్రధమ పూజా స్వామి వారి దర్శనము, మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణము, మమధాశీర్వచనం, అనంతరం మహా అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరి బండి శ్రీ రామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు లు తెలిపారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ ప్రతిష్ఠ మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు

## ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

గరిడేపల్లి, మార్చి 25, ప్రభాతవార్త :



ఉగాది పండుగ రోజున ప్రజలందరూ తెలుగు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. పొనుగోడు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం మహిళా భక్తులతో కలిసి ఉగాది పండుగ విశిష్టతను ఆయన వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు తలమానికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిలుస్తుంది అన్నారు. దేశవ్యాప్తంగా భారత సమాజం అనుసరిస్తున్నటువంటి పంచాంగ తిథి, నక్షత్రాల, ముహూర్త బలములను సూచించే ఉగాది పర్వదినం రోజున అబ్బురపరిచేలా ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తూ ముగ్గులు పెట్టాలన్నారు. ఉగాది పచ్చడి, నైవేద్యాలను సేవించి సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయాల్లో నిర్వహించే పంచాంగ శ్రవణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బొలిశెట్టి వినోద, మలికంటి యశోద, బాల్తు వరమ్మ, బాల్తు నాగమణి, బత్తిని సుగుణమ్మ, పోకల రాజేశ్వరి, పోకల సంధ్య తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సమస్యలు పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు గ్రామాల సమస్యల పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటి తహసిల్దార్ నాగేందర్‌కు అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 22 వరకు పల్లెబాట, ప్రజాపోరుబాట కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి తెలుసుకోవడం జరిగిందన్నారు.



గ్రామాల్లో అనేక మంది పేదలున్నారని వారికి రేషన్‌కార్డులు,ఇం దిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతుబంధు, రుణమాఫీ, కౌలు రైతుల ఆర్థిక సహాయం అనేక మంది అర్హులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ కూలీలకు జాబ్‌కార్డు ఉన్న వారికి ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. బక్కమంతులగూడెం– అమరవరం కు కలిపే లింక్ రహదారి, అలాగే శ్రీనివాసపురం– అమరవరం రహదారి, గోపాలపురం నుంచి బేతవోలు వరకు రహదారితోపాటు శ్రీనివాసపురంలో పశువుల దవాఖానా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో కోతుల, కుక్కల బెడద నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లకారం, బూరుగడ్డ తదితర గ్రామాలు ప్రభుత్వ ఆర్టీసి బస్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పలె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాయకులు తంగెళ్ల వెంకటచంద్ర,నూకల లక్ష్మినర్సింహ,కొప్పుల నాగమ్మ,షేక్ ఖాసిం,సైదా,పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, సిద్దెల వెంకటయ్య, మాదూరి నర్సింహాచారి, నెట్టె వెంకటేశ్వర్లు,చింతకుంట్ల సైదయ్య,బండి గోపి,ఆవుల సైదులు,గోపరాజు, బొమ్మగాని సైదులు,మీగడ రాములు,చింతకుంట్ల వీరయ్య, మాధవరావు, సైదమ్మ,అంజయ్య, పారుపల్లి శ్రీను,కొరివి శ్రీను,భాస్కర్, శంభయ్య,సీతారాములు,శ్రీను,ముకంటి,భాగ్యమ్మ,అరుణ,రహీం,సీతారాములు తదితరులు

## పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త



దైవ సేవకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి, దైవజనులకు తీరనిలోటని క్రైస్తవ సంఘం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ.గడ్డం డేవిడ్‌రాజు, హుజూర్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ తలకప్పల సుధాకర్ లు అన్నారు. మంగళవారం కొవ్వొత్తులతో సంతాపం తెలియజేశారు. క్రైస్తవ సమాజం కొరకు దైవసేవకుల పక్షమున నిలబడి పోరాడిన యోధుడు ఎన్నో టెలివిజన్, యూట్యూబ్ ఛానళ్లలో క్రైస్తవ సమాజం గురించి అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి ప్రవీణ్ పగడాల అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మేసా దేవ సహాయంలు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో చనిపోయారా లేక ఎవరైనా ఆయనను అంతమొందించారా అని అనుమానాలు ఉన్నాయని, ఆయన మృతి పట్ల ఏపి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సంఘం నాయకులు మేడిపాల్, పెద్దపంగు ఆమోస్,పాతకోటి దేవదానం,పాతకోటి జాషువా తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలను ఆపదలో కాపాడి ప్రాణదానం చేసినట్లు అవుతుందని జన చైతన్యట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి, సభ్యుడు పిల్లి శివశంకర్‌లుఅన్నారు. మంగళవారం పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుంటున్న మహిళకు బి.పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడగా డోనర్‌విజయ్‌తో మాట్లాడి ఆమెకు అవసరమైన రక్తాన్ని అందించారు. మహిళలకు కాన్పు సమయంలో అలాగే అనేక మందికి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డపుడు ఎవరికైనా పెద్ద శస్త్ర చికిత్స చేస్తున్నపుడు పేద, మధ్య తరగతి వారికి ఉచితంగా రక్తం అందించేందుకు ట్రస్ట్ ద్వారా కొన్ని సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.






## రాయినిగూడెంలో ఎన్ఎస్ఎస్ సేవలు



గరిడేపల్లి, మార్చి 25, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు . హుజూర్నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం 1 స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవరోజు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేపట్టారు. గ్రామంలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త చదారాన్ని మట్టి కుప్పలను తొలగించారు. గ్రామంలోని కాల్వపల్లి రోడ్డు, బొడ్రాయి బజారు ఇతర కాలనీలలోని రోడ్లను శుభ్రం చేయడమే కాకుండా మురుగు కాలవలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి మురుగునీరు సక్రమంగా వెళ్లే విధంగా శుభ్రం చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి నాగార్జున, ఎస్ బాలరాజు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ నగేష్, దూపటి, వి లక్ష్మీనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జె ఎ సి టి ఓ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డిపల్లిలో అరవిందో ధ్యాన మందిర ఉత్సవాలు

గరిడేపల్లి, మార్చి 25, ప్రభాతవార్త :

గడ్డిపల్లి గ్రామంలో 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు అరబిందో ధ్యాన మందిర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ధ్యాన మందిర కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఏడు గ్రామాల కు చెందిన ముఖ్యులతో సమావేశంలో 53వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కమిటీలో నిర్ణయించారు. వార్షికోత్సవాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరలో పాల్గొనే భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను చేసేందుకు అందరూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఘంటా సుధాకర్ రెడ్డి, సుందరి నాగేశ్వరరావు, కుతుబ్బిషాపురం మాజీ సర్పంచ్ భాస్కర్ తో పాటు ఏడు గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పూర్ణచంద్రరావుకు డాక్టరేట్ ప్రదానం



గరిడేపల్లి, మార్చి 25, ప్రభాతవార్త :

రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు పూర్ణచంద్రరావు డాక్టరేట్ పొందినట్లు మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ గుండు గురవయ్య తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ డిపార్ట్మెంట్ లోని ఐటి విభాగంలో డాక్టర్ బి బి నరసింహ పర్యవేక్షణలో ఆన్ ఎఫెక్టివ్ మెకానిజం ఫర్ ఫేక్ న్యూస్ డిటెక్షన్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా గుండు పూర్ణచంద్రరావుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. గీత కార్మిక వృత్తిలో ఉన్న కుటుంబంలో జన్మించి నేడు డాక్టరేట్

## వారంలోగా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తా

**రాజాపేట, మార్చి 25 (ప్రభాతవార్త)**

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులను డిపిఓ సునంద స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన డిపిఓ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీ పనుల పూర్తిస్థాయి పరిశీలన కోసం రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల కోసం, అభివృద్ధి పనులు చేపట్టగా సుమారు 10 లక్షల రూపాయల బిల్లులు బకాయి ఉన్నాయని, ఈనెల 13వ, తేదీన జిల్లా కలెక్టర్ కు తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు చేసి, విచారణ చేసి న్యాయం చేయాలని లిఖితపూర్వకంగా కోరగా, కలెక్టర్ ఆదేశాల మేరకు విచారించి ఎందుకు వచ్చినట్లు డిపిఓ చెప్పారు. బి. వి. పి., రైతు వేదిక వరకు రోడ్డు చదును చేసి మొరం పోసినట్లు, మొక్కల పెంపకం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన బిల్లు, ఇతర అభివృద్ధి పనుల డబ్బులు బకాయి ఉన్నట్లు ఫిర్యాదులో గాడిపల్లి శ్రవణ్ పేర్కొన్నట్లు డిపిఓ చెప్పారు. వారంలోగా పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు సమర్పించి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని సునంద తెలిపారు. ఈ విషయంపై తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ బుధవారం విచారణకు వస్తానని డిపిఓ తెలిపి మంగళవారం తాను అందుబాటులో లేని సమయంలో విచారణకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చలివేంద్రాన్ని డిపివో పరిశీలించి సంతృప్తి చెందారు. బాటసారులకు, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన చల్లని నీటిని అందించడం అభినందనీయమని కితాబిచ్చారు. ఈ సందర్భంగా డిపిఓ సునంద మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు పలు గ్రామాల్లో 15 రైతుల బోర్లను అద్దెకు తీసుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా



చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మరికొన్ని గ్రామాల్లో కూడా అద్దె బోర్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో రైతు బోరును అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 30 గ్రామాలలో గ్రామపంచాయతీలలో సెక్రటరీల పోస్టులు ఖాళీ ఉన్నట్లు డిపిఓ సునంద తెలిపారు. గ్రామంలో ప్రజల గ్రామ సమస్యల పరిష్కారం కోసం సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న విషయం నిజమేనని, ఇట్టి విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వెళ్లినట్లు, త్వరలోనే సమస్య పరిష్కారం కానున్నట్లు తెలిపారు. డిపిఓ సునంద వెంట డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్, కారోబార్ రాజు తదితరులు ఉన్నారు.




## ఎమ్మెల్యే కృషితో అభివృద్ధి పదంలో ఆలేరు నియోజకవర్గం



**తుర్కపల్లి, మార్చ్ 25 (ప్రభాతవార్త)**

ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కృషితో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం దత్తాయపల్లి గ్రామంలో మాట్లాడుతూ దత్తాయపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గత పది సంవత్సరాల కానీ పనులు సైతం 15 నెలల్లో 25 లక్షల రూపాయలు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరుప్పల బాలయ్య, ధ్యాన బోయిన బొందయ్య, ధ్యాన బోయిన మల్లేశం, ధ్యాన బోయిన కరుణాకర్, ధ్యాన బోయిన పోచయ్య, జిట్ట కిషన్ యాదవ్, గొప్ప కొండల రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు

## నామినేటేడ్ పదవులలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

**మోటకొండూర్ మార్చి 25 (ప్రభాతవార్త)**



రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వై టి డి దేవస్థానంలో ఏర్పాటు చేయబోయే బోర్డు డైరెక్టర్ల నియామకంలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని దివ్యాంగుల విభాగం మండల అధ్యక్షులు , మండల ఫిషర్ మెన్ చైర్మన్ భువనగిరి నర్సింగరావు అన్నారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు నామినేటెడ్ పదవులలో 5!! విద్య ఉద్యోగాలలో పాటు రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయడం వలన ఎంతో మంది దివ్యాంగులకు న్యాయం చేకూర్తుందని అన్నారు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వై టి డి దేవస్థాన బోర్డు ఏర్పాటు చేయడానికి కృషిచేసిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఏర్పాటుచేసి ప్రత్యేక హోదా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కొడిదల నరేష్, దివ్యాంగులు చల్లా విజయ్ రెడ్డి, భోగ సదానందం, యాదగిరి తదితరులు ఉన్నారు

## గుడిని కూల్చివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

**ఆలేరు, మార్చి 25 (ప్రభాతవార్త)**

బహదూర్ పేట గ్రామ పరిధిలో గల గుండెలమ్మ గుడి ని కూల్చివేసిన



వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం గ్రామస్తులు పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పోచమ్మ గుడి పక్కన గల గుండెలమ్మ గుడిని గ్రామానికి చెందిన సారబుడ్ల విద్యాసాగర్ రెడ్డి అనే వ్యక్తి జెసిబి తో కూల్చి వేసినట్లు, ఈ విషయంపై గ్రామస్తులతో చర్చించి గుడి నిర్మాణం పనులు చేపట్టాలని ఫిర్యాదుల పేర్కొంటూ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## విద్వత్ కళాపీఠం సేవలు అభినందనీయం

**నేలకొండపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త):**

భక్తరామదాసు విద్వత్ కళాపీఠం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో 60మంది పేదలు, వికలాంగులు, వయోవృద్ధులు, గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లను స్థానిక ఎస్సై పి.సంతోష్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పా.శ్రీనివాసరావు, సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలి



**చింతపల్లి,25మార్చి,(ప్రభాతవార్త):**

మండలంలో వివిధ గ్రామాలలో సాగు చేసుకొంటున్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు.మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ మండలంలోని వింజమూరు,కురంపల్లి గ్రామాలలో తీవ్రమైన మంచినీటి సమస్య ఏర్పడిందని వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధిహామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని,రైతులకు రుణమాఫీతోపాటు ఆత్మీయ భరోసా అందించాలని,రేషన్‌కార్డులు,పెన్షన్లు తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 28న కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్,మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు,మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య,ఆరకంటి పెద్దయ్య, బాలయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, ఆరెకంట శీను,హైతపాక యాదయ్య,ఏర్పుల మైదయ్య, పాల్గొన్నారు.

## నిర్బంధాలతో ఆశాల ఉద్యమాన్ని ఆపలేరు

**మర్రిగూడ,25మార్చి,(ప్రభాతవార్త):**



హైద్రాబాద్‌లోని కమీషనర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దౌర్జన్యకాండకు నిరసనగా మర్రిగూడ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో రోడ్డుపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం నిరసన చేపట్టారు. ఆశావర్కర్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలనుకుంటే పాలకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు.తెలంగాణలో ప్రశ్నించే హక్కును కాలరాసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు.ప్రజా పాలన అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి సర్కార్ సమస్యలు పరిష్కరించకుండా పోరాటాలు ఆపడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఫిక్స్‌డ్ వేతనం, ప్రమాదబీమా,పిఎఫ్,ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సల్వోజు రామలింగాచారి, ఆశ యూనియన్ మట్టం భాగ్యమ్మ,జంపాల వసంత, కౌసల్య, పొనుగోటి సునిత,మంజుల రాణి,పగడాల బాలమణి ,ఏర్పుల పద్మ,సైదాబేగం,లప్పంగి దుర్గమ్మ,యాదమ్మ,బోయపల్లి విజయ ,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో నగర సంకీర్తన

**రాజాపేట, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



రాజాపేటలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తనజరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరా లయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, పెద్ది సంతోష్ కుమార్, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్, కూనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**రాజాపేట, మార్చి 25 (ప్రభాతవార్త)**



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు ప్యాట కిష్టయ్య మంగళవారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన కిష్టయ్య ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. చికిత్స కోసం రాజాపేట ఆసుపత్రికి తరలించగా భువనగిరి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెప్పారు. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు పేట కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**రాజాపేట, మార్చి 25 (ప్రభాతవార్త)**



బూరుగుపల్లి లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను మంగళవారం మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మల పరిశీలిం చారు. లబ్ధిదారులతో, మేస్త్రీలతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఇంటి నిర్మాణం త్వరలోనే పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారిని వెంట ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ కిషన్, కార్యదర్శి జ్యోతి ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.. ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత



కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రతి స్కూళ్లకు రెసిడెన్షియల్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లిం మైనార్టీలకు హస్తం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీలకు సముచిత స్థానం, గౌరవం కల్పించామన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ముస్లింలు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తున్నారని తెలిపారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.




## మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

హోలియా, ప్రభాత వార్త, మార్చి 25:

వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా 20242025 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పై సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానైజేషన్ పథకం ద్వారా 50!! రాయితీపై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్ కేటాయించినట్లు 31 యూనిట్లు మండల పరిధిలో రాయితీపై కేటాయించాలని అనుమల మండల వ్యవసాయ అధికారి సరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు 08, తైవాన్స్ స్ప్రేయర్లు 09, గడ్డి చుట్టు యంత్రం 01, గట్లు చేయు యంత్రాలు 02, కలుపు తీయు యంత్రం 01, ట్రాక్టర్ 01, ఎరువు మరియు విత్తనం వేయు పరికరం 01, రోటవేటర్లు 04, ట్రాక్టర్ సంబంధించిన పనిముట్లు కల్టివేటర్, ఎం.బి ప్లగ్, కేజ్ వీల్, సీడ్ డ్రిల్ ఉన్నాయని ఈ రాయితీని పొందేందుకు మహిళా రైతు పేరుమీద భూమి నమోదయి ఉండాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి పట్టాదారు భూమి పాస్ పుస్తకం జిరాక్స్, పట్టాదార్ ఆధార్ జిరాక్స్, అప్లికేషన్ ఫారం, ట్రాక్టర్ ఆర్సి (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లు మాత్రమే), దరఖాస్తుదారుల యొక్క ఫోటోలు 3తోఆసక్తి గల మహిళ రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా వేంకటేశుని తిరుకళ్యాణం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25



మండలంలోని రాశి రిఫ్రాక్టరీస్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం సత్యభామ రుక్మిణీ సమేత వేంకటేశ్వర స్వామి వారి తిరుకళ్యాణం శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణలమధ్య భక్తుల తిరునామస్మరణలతో అంగరంగవైభవంగా నిర్వహించారు. కొండ లక్ష్మయ్య పద్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి



కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి శేష వస్త్రాలు అందించి అందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కొండ వెంకటేశ్వర్లు, కుమార్, జాలకృష్ణ, నాగరాజు, పాల్వాయి భాస్కర్‌రావు, అడుకుళ్ళ భిక్షమయ్య, బిల్లకంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాసులు, దయాకర్, తడకమళ్ళ శ్రీనివాసులు, పసునూరి దయాకర్, నరసింహ, శేఖర్, బొశెట్టి శ్రీనివాసులు, నల్లగొండ నాగరాజు, శ్రీకాంత్, సంతోష్, పద్మ ,యానాల రాంరెడ్డి, బూర్గు జనార్దన్, సరాబు శ్రీనివాసులు, బండారు శ్రీనివాసులు, బూరుగు సంతోష్‌తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ జడ్పిటిసి మాద యాదగిరి ఆర్థిక సహాయం

కట్టంగూర్, మార్చి 25, ప్రభాతవార్త



కట్టంగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనికి చెందిన నల్గొండ మల్లయ్య మృతి చెందగా మంగళవారం కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, ఊట్కూరు శీను, మేడి విజయ్ కుమార్, మైనం అంబేద్కర్, ఐతగోని సైదులు గౌడ్, ఈసం లింగయ్య, మద్దెల గణేష్ తదితరులు ఉన్నారు.

## ఎంజీయూ మహిళ సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25



సింహపురి విశ్వవిద్యాలయం నెల్లూరు వేదికగా జరగనున్న జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో ఎంజీయూకు ప్రాతినిధ్యం వహించబోయే మహిళల జట్టును మంగళవారం ఎంపిక చేశారు. ఎంజీయూ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అక్షయ, రవళి, రేష్మ, శ్రావణి తదితరులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా॥హరీష్ కుమార్, ఆచార్య సోమలింగం, డా॥ మురళి, డా॥శ్రీ నివాసరెడ్డి, శ్యా మసుందర్, న ాగిరెడ్డి, పృథ్వీ ్రాజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 32 లక్షలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25



ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గత 41 రోజులుగా భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో లెక్కించారు. గట్టుక్రితం అమ్మవారి హుండీ ఆదాయం రూ. 4,02,640/-, స్వామి వారి హుండీ ఆదాయం రూ. 28,26,120/- మొత్తం రూ. 32,28,760/-, అన్నదాన హుండీ ఆదాయం రూ. 1,15,730/- వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు పి. ఏడుకొండలు, నందిగామ శ్రీదుర్గా శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్‌డిఎఫ్‌సి నల్లగొండ బ్రాంచి సిబ్బంది, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రసన్నరాజ్ ఆర్థిక సహాయం

కట్టంగూర్ మార్చి 25, ప్రభాతవార్త



మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన మేడ ఇస్తారి ఉమల కుమారుడు మేడ శివకుమార్ కిడ్నీలు చెడిపోయి గత రెండు రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజు మంగళవారం వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మెన్ నూక సైదులు యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పూటుకూరి ఏడుకొండలు, గుండాల మల్లేష్, మేకల రమేష్, రేఖల రాజు, చిట్టిమల్ల నర్సింహా, మహేశ్వరం వెంకన్న, చెవుగోని సాయిలు, అంతటి యాదయ్య, సతీష్, ముక్కెర నాగరాజు, తండు సోమలు, నిమ్మనగోటి శివ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్, మార్చి 25, ప్రభాతవార్త

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని సీపీఎం పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కట్టంగూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ. 12 వేలు ఇస్తామని చెప్పి అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదన్నారు. గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా ఉపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవు తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కొత్త పింఛన్లు




మంజూరు చేయాలన్నారు. అనంతరం తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు గడగోజు రవీంద్రాచారి, కట్ట బక్కయ్య, జాల రమేష్, ఊట్కూరు యాదయ్య, ఊట్కూరు సుజాత, శీను, జాల రమేష్, నంద్యాల రాంరెడ్డి, చిలుముల కృష్ణ, పెంజర్ల కృష్ణ పాల్గొన్నారు.

# పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

*చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మున్సిపాలిటీలో వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం స్వామి వారి కల్యాణోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం కడు మయనీయంగా నిర్వహించారు. ఆలయం ముందు కళ్లెం పెంటారెడ్డి కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో కల్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తుల జయ జయ ధ్వనుల మధ్య కల్యాణంను వేద పండితులు నిర్వహించారు. కల్యాణోత్సవాల్లో మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిల దంపతులతో పాటు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఉబ్బు వెంకటయ్య, సీతారామచంద్ర స్వామి చైర్మన్ బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సభ్యులు ఎలకరాజు నాగరాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, కానుగు శేఖర్ ముదిరాజ్, బత్తుల శ్రీశైలంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చిక్కా నర్సింహా, నాంపల్లి శ్రీనివాస్‌గుప్తా, ఉష్కాగుల శ్రీనివాస్, ఆరుట్లలింగస్వామి, నకరికంటి శ్రీశైలం, ఊదరి యాదయ్య, నల్ల గణేష్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య, గట్టు పవన్, బాల్యం వెంకటాచలపతి, పస్తం గంగరాములు, కాసుల వెంకటేశం, చెవ్వగోని మహేష్‌గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తదితరులున్నారు.

## వావిళ్లపల్లి సంత వేలంపాట

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 25 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో ప్రతి శనివారం నిర్వహించే ఆవులు, మేకలు, కూరగాయల, చిరు దుకాణాల సంత వేళంపాట ఈ నెల 27న ఉదయం గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక అధికారి కె.నర్సింహారావు, ఎఈఈ సిహెచ్.శ్రీనాథ్‌రెడ్డిల అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.10 వేల డిపాజిట్‌ను గ్రామ పంచాతయీ వద్ద చెల్లించి రశీదు తీసుకోవాలన్నారు. డిపాజిట్ చెల్లించిన వారిని మాత్రమే వేళం పాటలో అనుమతించడం జరుగుతుందని, పూర్తి వివరాల కోసం 9049746715కి ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*అడ్డగూడూరు, మార్చి 25 ప్రభాతవార్త:*



మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన అంబటి సైదులు గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. పెద్దపడిశాల 2003 04 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తరపున మంగళవారం మిత్రుడి భార్య, పిల్లలకు రూ. 75 వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పూజారి గణేష్, శాఖాపురం రమాదేవి, అంబటి ఆంజనేయులు, అంబటి రమేష్, మునుకుంట్ల నీలకంఠం తదితరులు పాల్గొన్నారు

## వసంత మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 25*

పట్టణానికి చెందిన టిఎస్ఆర్టిసి కండక్టర్ సమత మాతృమూర్తి ఆగవరం వసంత అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలువురు నాయకులు నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.నివాళులు అర్పించిన వారిలో మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,టిఎస్ఆర్టిసి నార్కట్పల్లి డిపో సూపర్వైజర్ కండక్టర్ నడింపల్లి మల్లేష్ ,ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## బస్సులు ఆపాలని నిరసన

*అడ్డగూడూరు, మార్చి 25, ప్రభాతవార్త:*



మండలంలోని చౌల్లరామారం స్టేజి వద్ద తొర్రూరు, యాదగిరి గుట్ట డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు ఆపాలని కోరుతూ మంగళవారం ఐక్య విద్యార్థి ఆధ్వర్యంలో వలిగొండ తొర్రూర్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ.. ఈ స్టేజి వద్ద బస్సులు ఆపకపోవడంతో మోత్కూర్ , తిరుమలగిరి చదువులకు వెళ్లే విద్యార్థులతో పాటు, చుట్టుపక్కల గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ చిప్పలపల్లి వంశీ కుమార్, చెరుకు శివరాజు, జిల్లా రాకేష్, సంతోష్, బిఆర్ఎస్వి నాయకులు ఎడ్ల ప్రేమ్ కుమార్, మేడబోయిన రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉప్పల వంశీ, మందుల ప్రశాంత్,పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామికి సహస్రనామ ఫలపుష్పార్చన

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి25,ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీశాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం సహస్రనామ ఫలపుష్పార్చన,పంచామృతఅభిషేకం, నాగవల్లీదళాలతో ప్రత్యేక పూజ కార్యక్రమంఅర్చకులు ఘనంగా నిర్వహించారు.బహుళ ఏకాదశి సందర్భంగా సింధూరంతో అలంకరించి సహస్త్రనామార్చన జరిపారు.ఈ పూజల్లో వడ్రనపు నరసయ్య ,మల్లీశ్వరి స్నేహశ్రీ,శ్రీసాత్విక్ లు పాల్గొన్నారు. పూజాది కార్యక్రమము ల అనంతరం అంకతి నాగేందర్ శివ జ్యోతి,అంకతి మధుసూదన్‌రావు కరుణ కుమారి లు అన్నప్రసాద వితరణ జరిపారు.కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణరావు,ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, యరగాని నరసింహారావు,బత్తిని వీరబాబు, యరగాని మధు, గురవయ్య, వీరస్వామి, అనిల్‌కుమార్,సందీప్, సాయిగౌతమ్, వీరేష్, నవీన్, ముడుంబై లక్ష్మి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




## న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా కోర్టు ముందు ధర్నా

*చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో న్యాయవాదులు మంగళవారం ధర్నా నిర్వహించారు. కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలుపుతూ న్యాయవాదుల మీద దాడులు హత్యలు పెరిపోతున్నాయని, తక్షణం అరికట్టాలని కోరారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొయ్యలగూడెంకు చెందిన న్యాయవాది గడ్డం యాదగిరి గుండెపోటుతో అకాల మరణం చెందడం బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, తాడూరి పరమేష్, జిల్లా రమేష్, జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, భిక్షపతి, బాల్యం వెంకటాచలపతి, రాధాకృష్ణ, వాకిటి నర్సింహారెడ్డి, చామట్ల జంగయ్య, పాల పరమేష్, గంగదేవి రవీందర్, కానుగు వెంకటయ్య, ఎండి.ఖయ్యూంపాషా, దేశగోని శ్రీశైలం, మేడి సత్యనారాయణ, గర్దాసు రాఘవేంద్ర, పిట్టల భరత్‌చంద్ర, ఎ.శంకర్ తదితరులున్నారు.

## ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉండాలని బిజెఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డికి వినతి

*చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త*



రాష్ట్ర రాజదానికి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డుకు సమాంతంగా నిర్మించనున్న ట్రిపుల్ ఆర్ రోడ్డుకు దక్షిణ భాగంలో మాదిరిగానే ఉత్తర భాగంలో సైతం 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ భూ నిర్వాసితుల కమిటీ ప్రతినిధులు మంగళవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డితో కలిసి బిజెఎల్‌పి నేత ఆలేటి మహేశ్వర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో హెచ్ఎండిఎ వెంచర్లు, మున్సిపాలిటీలు రెండుగా, మూడుగా విడిపోయి ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. దక్షిణ భాగంలో మాదిరిగానే 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపడితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు మున్సిపాలిటీలు మరింత వేగవంతంగా ముందుకు సాగుతాయన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై అసెంబ్లీలో చర్చించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై అసెంబ్లీలో చర్చించి తగు న్యాయం చేసేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేధిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, దబ్బేటి రాములు, జాల వెంకటేశం యాదవ్, బోరెం ప్రకాష్‌రెడ్డి, సందగళ్ల మల్లేశం, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగెళ్లి దశరథ, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, చింతల సంజీవరెడ్డి తదితరులున్నారు.

## గొలుసుకట్టు విధానంతో చెరువులను నింపాలి

*భువనగిరి రూరల్ మార్చి 25 ప్రభాతవార్త :*

బస్వాపురం ప్రాజెక్టు ద్వారా విడుదల చేసిన నేటితో గొలుసుకట్టు విధానం ద్వారా చెరువులను నింపి రైతుల పంట పొలాలను కాపాడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ అన్నారు. బిజెపి మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బసాపురం ప్రాజెక్టు రిజర్వాయర్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే ప్రతి గ్రామానికి నీరు ఇవ్వాలని ప్రారంభించిన నీటి విడుదల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొలుసు కట్టు విధానం ద్వారా చెరువులు నింపే కార్యక్రమాన్ని అవగాహన లేకుండా వదలడంతో పంట పొలాలు మునిగి రైతులు నష్టపోతున్నారని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకుండా నీళ్లను వదలడంతో వరి పొలాలపై ప్రవహించి రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి



నిద్రమత్తులో ఉన్న అధికారులను అప్రమత్తం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా గొలుసుకట్టు విధానంతో చెరువులన్నీ నింపాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ ,బిజెపి పట్టణ అధ్యక్షులు రత్తపురం బలరామ్ , కాసాని శ్రీనివాస్ . మట్ట ఆంజనేయులు తోటకూరి అశోక్, సిద్దు తదితరులు పాలుగోన్నారు.

## జాతీయ స్థాయి జూడో పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

*బీబీనగర్, మార్చి 25 ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని సర్వోద్దీన్ ఓవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూడో ట్రయల్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలానికి చెందిన పంజాల తేజస్విని ఉత్తమ ప్రతిభ కనబర్చి స్వర్ణ పథకం సాధించి జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు జిల్లా జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ సోహెల్ తెలిపారు. కె. ఆకాంక్ష రజత పథకం, అవినీష్ కాంస్య పథకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పంజాల తేజస్విని ఈ నెల 28వ డెహ్రాడూన్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని షేక్ సోహెల్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు బి. కైలాస్ యాదవ్ , రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎ. అజీజ్, జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ అభినందించారు.

## వృత్తిదారుల సంక్షేమానికిబడ్జెట్లో నిధులు కేటాయించాలి

*భువనగిరి మార్చి25 ప్రభాతవార్త:*

ప్రభుత్వాలు వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెటులో ప్రత్యేక నిధులు కేటాయించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని జ్యోతీభా పూలే విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ గొర్రెల పంపిణీ పథకాలకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా చూస్తున్న పశుసంవర్ధకశాఖ కేటాయింపులు తగ్గిస్తే జీవాల సంరక్షణకు ఏ మాత్రం సరిపోయే అవకాశం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలి రాష్ట్ర బడ్జెటులో గొల్ల కురుమలను మొండి చేయి చూపారని విమర్శించారు. గొర్రెల పెంపకందార్ల ఊసేలేదని, గొర్రెల పెంపకందార్ల ఫెడరేషన్‌కు ఒక్క పైసా ఇవ్వలేదని. గొల్లకురుమ ఆత్మగౌరవ భవనాలకు ఒక్క రూపాయి కేటాయించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి పశుసంవర్ధక శాఖకు నిధులు కేటాయింపులు పెంచాలని, .ఎన్నికల



మేనిఫెస్టోలో పెట్టిన రెండో విడుత గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం, గొర్రెల భీమా, ప్రమాదాల్లో మరణించే గొర్ల కాపరులకు ఎక్స్‌గ్రేషియో, కాపరులకు పెన్షన్, జీవాలకు షెడ్లు , ఫెడరేషన్‌కు నిధులు, నూతన పశువైద్యశాలల నిర్మాణం కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిచో గొర్రెల కాపరుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సిహ్మ, అధ్యక్షులు దయ్యాల నర్సిహ్మ, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి జంగయ్య, తెల్దూరి మల్లేష్, నారి వెంకటేష్, క్యాసాని నవీన్, దేవునూరి బాలయ్య, చలమందరాజు, జాన చంద్రయ్య, ఎరబోయిన వెంకటేష్, జాన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

*రామన్నపేట మార్చి 25 ప్రభాతవార్త*



యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని చెప్పారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల, పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

*ఆత్మకూరు (ఎం) మార్చి 25 ప్రభాతవార్త*

: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు తీసుకుంటామని, కోర్టు కేసులకు సంబంధించిన భూ రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయం సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకుని ధరణిపై సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ, ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలని, మీసేవ దరఖాస్తులు



వెంటనే పరిష్కరించాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 557 రేషన్ కార్డులు ఉండగా 1450 యూనిట్స్ ఉండగా త్వరగా ఎంక్వాయిరీ చేయాలని ఆదేశించారు. మండల పంచాయతి అధికారితో ఇందిరా మహిళ నిర్మాణం నాణ్యత తర్వాత పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవిలో తాగినటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వి లావణ్య, డిప్యూటీ తాసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్, నూనె వెంకన్న వీరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

*అడ్డగూడూరు, మార్చి 25 ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా పలు రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పట్టణ శివారులోని సర్వే48లో ప్రభుత్వ భూమిలో నూతన తహశీల్దార్ కార్యాలయం నిర్మించేందుకు స్థల పరిశీలన చేశారు. వారి వెంట డీటి సత్యనారాయణ, ఎంపీడీవో శంకరయ్య , ఎంపీవో ప్రేమలత, ఆర్ఐ ఉపేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్ధాకలిలో సోర్సింగ్ ఉద్యోగులు

### 9 నెలలుగా నిలిచిన వేతనాలు

### కీలక శాఖలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది సేవలో కీలకం

*భువనగిరి ,మార్చి 25 ప్రభాతవార్త*

: దినం పనిచేస్తే పూట గడవని ఔట్ సోర్సింగ్ సిబ్బంది సిబ్బందికి 9 నెలలుగా వేతనాలు నిలిచిపోయాయి. అర్థాకలితో జీవితాలను నెట్టుకోస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించడానికి కనికరం చూపడం లేదు. కీలకమైన ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ఉద్యోగులు సేవలే నేడు కీలకంగా మారాయి. . కూటి కోసం అప్పులుచేసి వచ్చే వేతనం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్కార్ నిధులు విడుదల చేయడం లేదని ఏజెన్సీలు నిర్వాహకులు చేతులెత్తిస్తున్నారు . నెలల తరబడి నుంచి వేతనాలు నిలిచిపోవడంతో వారు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థంకానిపరిస్థితుల్లోకొట్టుమిట్టాడుతున్నారు. డ్యూటీ విషయంలో నిక్కచ్చిగా ఉండే అధికారులువేతనాల విషయంలో ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల కాలం నుంచి హెల్త్, ఐబీ, రూరల్ వాటర్, గురుకుల, విద్యా, వెటర్నరీ ఇలా చెప్పుకుంటూ పోతే ఏ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కదిలిస్తే వారి బాధలు వర్ణనాతీతం. అట్లని నిగ్గదీస్తే ఉన్న ఉద్యోగం పోద్దేమనే భయంతో విధులు నిర్వహిస్తున్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు మూడు వేల కు పైచిలుకుఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవనం అగమ్యగోచరంగా మారింది.. బడ్జెట్ రాలేదనేసాకుతో మమ్మల్నిఇబ్బంది పెడుతు న్నారఅనేవాదనఉద్యోగులు తెలియజేస్తున్నారు. ఇది ఎవరి మాయ ాజాలం. ఏజెన్సీ లదా లేదా పని చేయించుకునే అధికా రులదా.. బడ్జెట్ రాలేదా, లేక కావాలనే గత అధికారుల ఆదేశ ాలకుఅనుగుణంగా పనిచేస్తున్నారా.. ఎంత మనో వేదనకు గురి అయ్యారో అద్దంపడుతుంది... వచ్చే అరకొర వేతనాల ఒకూడాసరిగాఇవ్వకపోవడం పై కుటుంబ పోషణ భారంగా మారిందనిఆవేదనవ్యక్తపరుస్తున్నారు. మా శ్రమను దోపిడీ చేస్తున్నారే తప్ప ఆ దోపిడికి తగ్గట్టు సరైన సమయంలో వేతనాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మూడు వేలకు పైచిలుకు ఔట్ సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో కీలకమైన విభాగాల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తే తప్ప కీలకమైన ఫైల్లు కదలని వాతావరణం నెలకొన్నది. చివరకు కలెక్టరేట్ భవనంలో అత్యంత కీలకమైన రెవెన్యూ ,ఇరిగేషన్, భూసేకరణ, వైద్య ఆరోగ్యశాఖ ,సహకార సంఘం, మైనింగ్ వంటి కీలక శాఖలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

## ఒక వేయి ఒక కలశములతో సహస్ర కలశాభిషేక మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 25 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీ శ్రీశ్రీ త్రిదండి శ్రీమనా న్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిళ రామానుజ జీయర్‌స్వామి సారధ్యంలో ఒక వేయి ఒక కలశములతో ఏ కోత్తర సహస్ర కలశాభిషేక మహోత్స వ కార్యక్రమాలు సుగంధ పరిమళ ద్రవ్యములతో,



కర్పూరములతో, పంచామృతములతో, మంగళ హారతులతో అత్యంత ఘన ంగా జరిగింది. ఈ సందర్భంగా నిత్య పూర్ణాహుతి, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, పల్లకీసేవలు, గు డి సేవలు, తీర్థగోష్టి, విశేష అర్చనలు, పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛరణములతో, మేళతాళముల, మంగళవాయిద్యాలతో కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ, జూపల్లి వినోద్‌రావు భార్గవి, రంజిత్‌రావు రాజిత, రాముురావు మేఘన, శ్యామురావు ఐశ్వర్య, కాచవరపు బాబూరావు నిర్మల, నందనముడి శ్రీనివాసరావుఅనురాధ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్ర సాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, ముడుంబై వెం కటకృష మ అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ చినజీయర్‌స్వామివారి శిష్య

## వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ రాంబాబు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రతి వర్షపు నీటి చుక్కను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. మం గళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు వాటర్ షెడ్ యాత్రను డి ఆర్ డి ఏ పి డి, గ్రామ ప్రజలు, కళాకారులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాటర్ షెడ్ ద్వారా పడిన వర్షపు నీటిని వృధా కాకుండా సక్రమంగా వినియోగించుకోవాలని ఎత్తైన ప్రాంతంలో కందకాలు తీసుకోవాలని, వాటికీ అడ్డంగా మట్టి కట్టలను కట్టుకోవాలని, ఇంకుడు గుంతలను తొవ్వుకోవాలని మరియు వంక స్థిరీకరణ పనులు అనగా విడురాల్ల కట్టలు, రాతి డ్యాములు, చెక్ డ్యాములు, అలాగే నీటి నిల్వ పనులు అనగా ఫారం పాండ్స్, చిన్న ఊట కుంటలు మరియు చెట్ల పెంపకం, పండ్ల తోటల పెంపకం పనులను చేపట్టాలని అన్నారు. నీటి నిల్వ పనులు చేయకుండా నిరక్ష ్యల్ల చేస్తే భూగర్భ జలాలు ఎండిపోయి త్రాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని ఎక్కడో ఉన్న శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి వచ్చే నీటిని కాలువ ద్వారా వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం జరుగుతుందని, అదే మన గ్రామంలో పడిన వర్షపు నీటిని కుంటలు చెరువులలో నిలువ చేసుకుంటే



దాని కింద ఉన్నటువంటి బావులలో, బోర్లలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండి అదనపు వ్యవసాయం సాగులోకి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రమధానం, మొక్కలు నాటే కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ తిమ్మాపురం ఉన్నత పాఠశాలను సందర్శించి 8వ, 9వ తరగతి పిల్లలకు జల సంరక్షణ పై పోటీ పరీక్షలు నిర్వహించి పిల్లలకు బహుమతులు మరియు గ్రామానికి సంబంధించిన వాటర్ షెడ్ కమిటీ వారికి, వాటర్ షెడ్ సిబ్బంకి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, మండల అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ కి, ఐకెపి ఏ పిఎం కి,ప్రశంస పత్రాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వి. వి. అప్పారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి గోపి , ఏపీవో ఉపేందర్ , ఐకెపి ఏపిఎం మల్లేష్ , మండల ఎంఈఓ బాలు నాయక్, ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్, యువజన సంఘాలు, సమ భావన సంఘాలు, అంగన్వాడి సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం

మోతె .. మార్చి25 ప్రభాతవార్త.



.యాసంగి లో ధాన్యం కొనుగోలు పై మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వ హించారు. మండలంలో ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలి, ఏ ఏ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ఆంజనేయులు, ఏవో అరుణ, ఏపీఎం వెంకయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ ను సమర్ధవంతంగా నిర్వహించాలి

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, మార్చి 25 ప్రభాతవార్త



మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రభుత్వ దావతే ఇఫ్తార్ సమర్ధవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన అఖిల పక్షం, ముస్లిం నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ జరిగే ప్రదేశం, తేదీ ముస్లిం నేతలు నిర్ణయించి తెలియజేయాలని కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణానికి రెండు లక్షలు, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు రూ. 50000 చొప్పున ఇఫ్తార్ కు మంజూరయ్యాయని తెలిపారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్. హరిబాబు, సురేష్, జవహర్, పుష్పలత, సీఐ సోమనర్స య్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంసిపిఐయు నాయకులు మట్టయ్య, మాజీ కౌన్సి లర్లు ఎండి. జానీ, మొయిజ్, ఇలియాస్ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

## ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా ఎస్పీ నరసింహ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్ లను మంగళవారం పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో లోపాలను గుర్తించి సవరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తూ నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదాలు, నిరక్ష ్యల్ల, అజాగ్రత్తవల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి, చాలామంది రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్థాంతరంగా చనిపోతున్నారని అన్నారు. జాతీయ రహదారి వెంట ఉండే గ్రామాల ప్రజలు, వ్యవసాయ పనులకు వెళ్ళే వారు జాగ్రత్తగా వెళ్ళాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు, ప్యాసింజర్ వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అధిక లోడు తో వాహనాలు నడపడం ప్రమాదకరం అన్నారు. రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ అనాతరైజ్డ్ పార్కింగ్ చేస్తే అలాంటి వాహనాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అధిక లోడ్ వల్ల వాహనాలు కడిషన్ తప్పి డ్రైవర్ సరైన పద్ధతిలో వాహనాన్ని నడపడం ఇబ్బంది అవుతుంది అన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పెంచి పోలీస్ శాఖ నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిభందనలు ఉల్లంఘించిన వారిపై జరిమాలు, కేసులు నమోదు చేస్తున్నాము, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నారు అన్నారు, వాహనదారులు కూడా బాధ్యతగా ఉంటూ నిభందనలు పాటించాలని అన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అని సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, హెల్మెట్ ధరించాలి, సీటు బెల్ట్ విధిగా పెట్టుకోవాలి, అధికవేగం తో వాహనం నడపవద్దు, వాహన సామర్థ్యానికి మించి రవాణా చేయవద్దు, రాంగ్ పార్కింగ్ , రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దు, ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్ చేయవద్దు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలకు దుఃఖం మిగల్చవద్దు అని, తల్లిదండ్రులకు గర్భశోకం పెట్టవద్దు. ప్రతి ఒక్కరూ సురక్షి తంగా గమ్యానికి చేరుకోవాలని అన్నారు.ఎస్పి వెంట సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.



## ప్రత్యేక అధికారుల పాలనలో కుంటు పడిన అభివృద్ధి

చౌటుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్యం పడకేస ిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి ఆరోప ించారు. సిపిఎం గ్రామ పోరు బా టలో భాగంగా మంగళవారం చిన్న కొండూరు, కుంట్లగూడెం గ్రా మాల్లో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో పేరుకపోయిన చెత్తా చెదారాల వద్ద నిరసన తెలిపారు. పంచాయతీ పాలకవర్గం లేకపోవడం వల్ల గ్రామాల్లో మౌళిక వసతులు లేకుండా పోయాయన్నారు. కుంట్లగూడెంలో ప్రైమరీ స్కూల్ వద్ద పిల్లలకు ఇబ్బందికరంగా ట్రాన్స్ ఫార్మర్ ఉందని, వెంటనే తగు చర్యలు తీసుకుని వేరే చోటీకి మార్చాలన్నారు. కుంట్లగూడెం నుంచి ఈదుల వాగు వరకు డ్రైనేజి సమస్యలను ప్రజలకు ఇబ్బంది కరంగా మారిందన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. గ్రామాల్లో పేరుకపోయిన చెత్తా చెదారాలను వెంటనే తొలగించి ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు యాట బాలరాజు, కంచర్ల చిన్నరాజు, గువ్వల చంద్రయ్య, కంచర్ల సావుకారి రాజు, గువ్వల నరసింహా, బలబోయిన కృష్ణ, జంగిలి సాయి, గంగదేవి రాజు, కంచర్ల శంకర్, వెంకటేశం, లింగస్వామి, నందకిషోర్, ప్రశాంత్ తదితరులున్నారు.

